# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారం, జూన్ 20, 2013

13 వ శా. స. XII – II సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 3

శక సంవత్సరం – 1935, జ్యేష్టం – 30

**THURSDAY, THE 20th JUNE, 2013**

**13 L.A. XII - II SESSION, VOL— IV No. - 3**

**30 - Jyeshtha, 1935 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీ నాదెండ్ల మనోహర్

ఉప సభాపతి : శ్రీ మల్లు భట్టి విక్రమార్క

అధ్యక్షుల పేర్ల పట్టిక : శ్రీ పి. కిష్టా రెడ్డి
శ్రీ జి. వెంకట శేషు
శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగా రావు
శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి
శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్

కార్యదర్శి : శ్రీ ఎస్. రాజ సదారాం

ఉప కార్యదర్శులు : శ్రీమతి వి.గిరిజాసుందరి
శ్రీ కె. సత్యనారాయణ రావు
శ్రీ జి. వెంకటకృష్ణ
శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు
శ్రీమతి వై. వెంకట రమణమ్మ

సహాయ కార్యదర్శులు : శ్రీ వి. నరసింహాచార్యులు
శ్రీమతి టి. సుశీల
శ్రీ జె. రామలింగేశ్వర రావు
శ్రీ హెచ్. ఎ. షఫీ
శ్రీ ఎం. విజయ రాజు
శ్రీ వి. రమేష్ కుమార్
శ్రీ పి. వి. సుబ్బారెడ్డి
శ్రీ టి. బి. జయచందర్
శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
శ్రీ సూరజ్ బహదూర్
శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామ నరసింహం
శ్రీమతి టి. సత్యవేద కుమారి
శ్రీమతి ఎ. చంద్రభాగ
శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
శ్రీమతి పి. శివదీక్ష

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(12వ సమావేశపు రెండవ సమావేశము : తొమ్మిదవ రోజు)

... .... గురువారము, జూన్ 20, 2013

సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)

**3.** సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

**4.** **2013-14** సం॥ నికి

గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వెనకబడిన తరగతుల సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, మహిళా మరియు శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖలకు చెందిన డిమాండ్లపై చర్చ (కొనసాగింపు)

-------

ఉ.9.00

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## గురువారము, జూన్ 20వ తేది, 2013

***

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

* * *

మిస్టర్ స్పీకర్ ః ఈ నాటి వాయిదా తీర్మానాలు ః

(1) రాష్ట్రంలోని భూకబ్జాలు, కిడ్నాపులు, బలవంతపు వసూళ్ళ గురించి శ్రీ మోత్కుపల్లి నరసింహులు గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(2) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై శాసన సభలో తీర్మానం చేయుట గురించి శ్రీ ఈటెల రాజేందర్ గారు, ఇతరులు మరియు శ్రీ యెండల లక్ష్మీ నారాయణ గారు, డా. నాగం జనార్దన్ రెడ్డి గారు, శ్రీ ఎస్.వేణుగోపాలాచారి గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడ మైనది.

(3) ఐ.ఎం.జి భరత్‌కు భూ కేటాయింపుల గురించి శ్రీమతి వై.ఎస్.విజయలక్ష్మి గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(4) కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి శ్రీ గుండా మల్లేష్ గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(5) గిరిజన గురుకుల విద్యాలయ సంస్థ పరిధిలో పనిచేస్తున్న గెస్ట్‌టీచర్లు, లెక్చరర్లు మరియు ఇతర ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం కోరుతూ శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

ఈ నాటి వాయిదా తీర్మానాలన్నీ కూడా తిరస్కరించడమైనది. ఇక ప్రశ్నోత్తరాల సమయంలోకి వెళ్దాం.

శ్రీ టి. హరీష్ రావుః  స్పీకర్ సార్,  తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై చర్చ చేపట్టండి.

(తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు.  'తెలంగాణా అమరవీరుల ఆశయం కొనసాగిద్దాం'  'అణచివేత, సాచివేత, దాటివేత, ఇవేనా మీ మూడు రంగుల పార్టీ విధానం' 'తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు వెంటనే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి'  'తెలంగాణా అంశం క్లిష్టమైనది కాదు, కాంగ్రెస్ పార్టీయే అతి క్లిష్టమైనది', 'తెలంగాణ అమరుల ఆశయాలను కొనసాగిస్తాం, తెలంగాణ రాష్ట్రం సాధిస్తాం', 'విద్యార్థులు, యువకులు, బలిదానాలు చేస్తున్నారు, ప్రభుత్వమా. . . .  నీకు చలనం లేదా', 'పార్టీలన్నీ తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలి',  'అసెంబ్లీలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి' అని రాసి ఉన్న ప్లకార్డులు చేతపట్టుకొని 'జై తెలంగాణ , జై జై తెలంగాణ ' అంటూ నినాదాలు చేయసాగారు.)

(అంతరాయం)

MR.SPEAKER: Please don't bring placards like this in the House. Please show some restraint, దయచేసి కూర్చోండి. Please sit down. సభ సజావుగా జరగడానికి ప్రయత్నించండి. Show some restrain.  Please cooperate with the Chair to execute the business of the House.

(Interruptions)

కనీసం ఈరోజైనా  పద్దులపై చర్చించుకుందాం, దయచేసి సహకరించండి. పద్దుల చర్చకు ఈ రోజు చివరి రోజు.

(అదే సమయంలో టిడిపి సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి  'అంతరాష్ట్ర ముఠాల భూకబ్జాలపై విచారణ చేపట్టాలి', 'రాజకీయ నాయకుల బలవంతపు వసూళ్ళను అరికట్టాలి', 'నేరాల రేసులో అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్', 'టిఆర్ఎస్ పుట్టింది సెటిల్మెంట్ల కోసం', 'ఉద్యమాన్ని తాకట్టుపెడుతున్న కేసీఆర్ కుటుంబం', 'జట్లు, సీట్లు, నోట్లు కేసీఆర్ ఎజెండా', అన్న ప్లకార్డులు చేబూని  'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, ***• రాజ్యం, ***రాజ్యం' అంటూ నినాదాలు చేయసాగారు.)

This kind of slogans and counter slogans are not appropriate. I request the Floor Leaders to please call back your members. మీ సభ్యులకు మీరు పిలిపించుకోండి, వారి వారి స్థానాలలో వారిని కూర్చోమనని కోరండి.  Please go back to your seats.  దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

• Expunged as ordered by the Chair

పద్దులపై చర్చించడానికి ఇది చివరి రోజు. అనేక అంశాలపై చర్చించుకోవచ్చు. సభ్యులు ఆసక్తి చూపిస్తున్నారు. దయచేసి మీ సీట్లలో వెళ్ళి కూర్చోండి.

మీకు అవకాశం ఇస్తానన్నపుడు మీరు ఉపయోగించుకోలేదు. దయచేసి సహకరించండి. మీ సభ్యులను మీరు పిలిపించుకోండి. వారి స్థానాలలో వారిని కూర్చోమనండి. పద్దులపై చర్చించడానికి నేడు చివరి రోజు.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు "తెలంగాణా ఏర్పాటుకై పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని కోరుతూ రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేయాలి" అని రాసి ఉన్న కమలం గుర్తులు కలిగిన ప్లకార్డును చేత పట్టుకొని పోడియం వద్దకు వచ్చారు.)

మీరందరూ సహకరిస్తే మనం సభ నడుపుకోగలుగుతాం. దయచేసి కూర్చోండి. Please resume your seats. ఈ రోజైనా సహకరించండి.

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'తెలంగాణను దోచుకుంటున్న కేసీఆర్ కుటుంబం', 'చంద్రబాబు అక్రమాలపై విచారణ జరపాలి' అన్న ప్లకార్డులు చేతపట్టుకొని తమ స్థానాల నుంచి లేచి నిలబడ్డారు.)

(అంతరాయం)

I urge all the members to show some restraint. Please go back to your seats. Let us continue the business of the House.

(Interruptions)

వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి. మీరు కూడా అనేక అంశాలపైన మాట్లాడండి. పద్దులపై చర్చలో మీరు కూడా పాల్గొని మీరు లేవనెత్తిన అంశాలపై మాట్లాడండి. This is very sad.

ఉ.9.10

( తమ తమ స్థానాలలో నిలబడిన తెలుగు దేశం పార్టీ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని మాట్లాడసాగారు )

( పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేయసాగారు )

( పోడియం వద్ద ఉన్న వైఎస్ఆర్‌సిపి సభ్యులు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ ః మీ మీ సీట్లలోకి వెళ్లండి. దయచేసి కోఆపరేట్ చేయండి.

( అంతరాయం )

లేవనెత్తిన అంశాలపై మాట్లాడండి. ఇది చాలా విచారకరం. This is very sad.

( అంతరాయం )

Now the House is adjourned for half an hour.

(The House then adjourned at 9.12 a.m. to meet again after half an hour)
ఉ.10.00

(విరామానంతరం సభ ఉదయం 10.07 ని.లకు తిరిగి సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

( కొంత మంది 'తెలంగాణా రాష్ట్ర సమితి' సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి
' తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుపై సభలో తీర్మానం ప్రవేశ పెట్టాలి' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు.)

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి 'ఉద్యమం ముసుగులో మోసం చేస్తున్న టి.ఆర్.ఎస్. పార్టీ అంటూ నినాదాలు చేశారు.)

(అంతరాయం)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)

MR.SPEAKER : All questions are deemed to have been answered (111 (5917), 112 (6137), 113 (5882), 114 (6297), 115 (5881), 116 (6328), 117 (6161), 118 (6377), 119 (5851) & 120 (5983) ).

(INTERRUPTIONS)

వ్యకిగతంగా ఆరోపణలు సభలో చేయవద్దు. సభ గౌరవాన్ని మనం కాపాడుకొందాం. దయచేసి మీరంతా మీ మీ స్థానాలకు వెళ్లండి. సభ జరిగేట్లు సహకరించండి.

(అంతరాయం)

సభలో వ్యక్తిగతంగా ఆరోపణలు చేయడం మానుకోవాలండి. I will not allow that.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి 'ఉద్యమం ముసుగులో మోసం చేస్తున్న టి.ఆర్.ఎస్. పార్టీ', 'ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొన్న పార్టీ నశించాలి' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు.)

(కొంత మంది టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులు '*** • చంద్రబాబు' అంటూ పలు మార్లు నినాదాలు చేశారు).

**ఉ.10.10**

(స్పీకర్ పోడియంను చుట్టుముట్టిన తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని "*** బాబు -చంద్రబాబు........" *** బాబు- చంద్ర బాబు........" అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు. అదే సమయంలో తెలుగు దేశం పార్టీ సభ్యులు కూడా తమ తమ స్థానాల వద్ద నిలబడి "తెలంగాణా ఉద్యమ ద్రోహుల్లారా ఖబడ్దార్........... " "తెలంగాణా ఉద్యమ ద్రోహుల్లారా ఖబడ్దార్........... " అంటూ గట్టిగా ప్రతి నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ః మీరు ఈ విధంగా ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ సభ జరగడానికి ఏమాత్రం సహకరించడం లేదు.

(తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల నినాదాలు మరియు తెలుగు దేశం పార్టీ సభ్యుల ప్రతి నినాదాలు కొద్దిసేపు కొనసాగాయి.)

ప్రజా సమస్యలపైన సభలో మాట్లాడాలని మీరే అంటారు. కాని అందుకు సభా సమయాన్ని వినియోగించుకోరు. మీ స్థానాలకు మీరు వెళ్లి కూర్చోండి... దయచేసి సహకరించండి. మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల మరియు తెలుగు దేశం పార్టీ సభ్యుల నినాదాలు, ప్రతి నినాదాలు కొద్దిసేపు కొనసాగాయి)

---

• Expunged as ordered by the Chair

I appeal to all the Floor Leaders to please call back their Members. దయచేసి మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. దయచేసి సహకరించమని చెప్పండి.

( తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ మరియు తెలుగు దేశం పార్టీ సభ్యుల నినాదాలు, ప్రతి నినాదాలు కొనసాగాయి)

బడ్జెట్ పద్దుల పైన చర్చించడానికి ఈ రోజే ఆఖరు రోజు. ఆ చర్చ సందర్భంగా మీరు అనేక అంశాలపైన మాట్లాడవచ్చు. మీ అందరికీ అవకాశం కల్పిస్తాను. ఈ అవకాశాన్ని దయచేసి వినియోగించుకోండి.

( తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ మరియు తెలుగు దేశం పార్టీ సభ్యుల నినాదాలు, ప్రతి నినాదాలు కొనసాగాయి)

ఇటీజ్ ఎ వెరీ హెల్ప్ లెస్ సిట్యువేషన్.. సభను ఈ విధంగా జరుపుకోవడం ఆవేదనను కలిగిస్తున్నది. వివిధ పక్ష నాయకులను మరొకసారి కోరుతున్నాను. దయచేసి మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. సభా సమయాన్ని వృధా చేసుకోవద్దని కోరుతున్నాను. I request all the Floor Leaders to come to my Chambers for a meeting. The House is adjourned for a short while.

(Then the House adjourned at 10.13 a.m.)

మ.12.00

(విరామానంతరం సభ మ.12.04 గంటలకు ప్రారంభమైంది.)

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు తమ తమ సీట్ల నుండి లేచి నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR. DEPUTY SPEAKER: The paper included in the Agenda is deemed to have been laid down on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

“a copy of the Annual Accounts and Report of the Andhra Pradesh Vaidya Vidhana Parishad for the year 2005-2006, as required under Section 19 (5) of the Andhra Pradesh Vaidya Vidhana Parishad Act, 1986, along with reasons for delay.”

## 2013-14 సం॥ నికి

## గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వెనకబడిన తరగతుల సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, మహిళా మరియు శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖలకు చెందిన

## డిమాండ్లపై చర్చ (కొనసాగింపు)

శ్రీ కె. కన్నబాబు (కాకినాడ-రూరల్)ః అధ్యక్షా, ఈరోజు ఏ ప్రభుత్వమైనా బలహీనవర్గాలను రక్షించడానికి, వారిని సమాజంలో అందరితో సమానంగా ముందుకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో పనిచేయాలి. మన భవిష్యత్తు మన పుట్టుక మీద కాదు, గత జన్మ మీద కాదు. మన భవిష్యత్తు మన శక్తి మీద, మన ప్రయత్నం మీద ఆధారపడి ఉంటాయని డా. బి.ఆర్. అంబేద్కర్‌గారు చెప్పారు. ఈరోజు ప్రభుత్వ సంక్షేమమంటేనే కాంగ్రెస్ పార్టీకి పర్యాయపదంగా కనిపిస్తుంది. మన దేశంలో కాంగ్రెస్‌ను సంక్షేమాన్ని విడదీసి చూడలేరు. భూసంస్కరణల నుండి మొదలుకొని నిన్న మొన్న ఇదే సభలో పాసైన ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఏ రాష్ట్రంలో అయినా కాంగ్రెస్ ప్రభుత్వం అంటే సంక్షేమం అన్న పదానికి పర్యాయపదము. భూసంస్కరణల గురించి ఆలోచించాలని అదొక సాహసోపేతమైన చర్య అని, అలాంటి దశలో ఇందిరాగాంధీగారు భూసంస్కరణల చేపట్టి అమలు చేశారు. ఆనాడే ఈ దేశంలో సమానత్వానికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఒక బీజం పడింది. భూసంస్కరణలు లేని భారతదేశం ఎలా ఉంటుందో ఊహించుకుందాము. కొద్దిమంది చేతులలో భూమి ఉంటే ఈ సమాజం కొద్దిమంది చేతులలోకి పోతుందని ఆనాడు తీసుకున్న చర్య ఒక విప్లవాత్మకమైంది. ఆరోజు ప్రారంభించిన భూసంస్కరణలు, నిన్నమొన్న తీసుకున్న ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్, నిన్న రాత్రి తీసుకువచ్చిన బంగారు తల్లి చట్టాన్ని పాస్ చేసుకునే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంది. జాగీర్దార్లు, జమీందార్లు ఒకపక్క, ఆకలి కేకలతో కడుపు నింపుకోలేని ప్రజానీకం మరోపక్క ఉన్న దుస్థితి నుండి ఈ దేశాన్ని కాపాడడం కోసం అవకాశం వచ్చిన ప్రతిసారీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే ఉంది. అది చరిత్ర, దానిని ఎవరూ విస్మరించలేరని ఘంటాపథంగా చెబుతున్నాను.

(అంతరాయం)

ఫ్యూడలిజం నుండి ఈ దేశాన్ని, దేశంలో ఉన్న వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలను, ఎస్‌సి, ఎస్‌టిలను కాపాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే. ఫ్యూడల్ స్ట్రక్చర్ నుండి ప్రజాస్వామ్య పునాదుల వైపు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే.

సంపద కొద్దిమంది చేతులలో కేంద్రీకృతం అయితే అది ప్రజాస్వామ్యానికి పెనుముప్పు. వైఎస్‌ఆర్‌సిపి సభ్యులు సభలో వెనుక నుండి రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. సంపద ఒకరిద్దరి చేతులలో కేంద్రీకృతం కావడమంటే అది చంచల్‌గూడా జైలు సంస్కృతి. అది వాళ్లకే చెల్లుతుంది.

బహుళ జాతి సంస్థలకు ప్రపంచ పెట్టుబడిదారీ ధోరణులలో ప్రపంచీకరణ జరుగుతున్నప్పుడు దానిలో భాగంగా సంస్థలు, వ్యవస్థలు నిర్వీర్యం కాకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం భావించింది. కొద్దిమంది చేతులలోకి ఆర్థికవ్యవస్థ పోకూడదు. ఆర్థిక వ్యవస్థను కొద్దిమంది చేతులలోకి తీసుకుని వేల కోట్ల రూపాయలను దోచుకుంటే ఏమవుతుందని అనడానికి ఈమధ్య గత కొద్దిమందిని చూసిన తరువాత అర్థమవుతుంది.

మ.12.10

ప్రజాస్వామ్యాన్ని శాసించి, తాము అనుకున్నది జరగడానికి ప్రభుత్వాలను కూలదోయాలనే ప్రయత్నాన్ని చూడడం జరిగింది. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసి, ప్రభుత్వాలను కూలదోయాలనే ప్రయత్నాలను నిన్న, మొన్నటి దాకా చూసాము. కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తుంది. అప్పటి ఇందిరాగాంధీ గారి దగ్గర నుండి ఈనాటి సోనియా గాంధీ గారి నాయకత్వం వరకూ, వారు తీసుకున్న సంస్కరణలు ఎవరూ ఊహించలేనివి. కొంతమందికి అవకాశాలు వచ్చినా, వాళ్లు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించలేదని చెబుతున్నాను. ఈరోజు గోచీపెట్టుకున్నవాడు, గొంగళి వేసుకున్న వాడు, దుక్కిదున్నేవాడు ఇలా ప్రతి వ్యక్తి ఈరోజు బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నాడు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చే స్థాయికి జాతీయ బ్యాంకులను తీసుకురావడం జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యం అయ్యింది. ఇలా చేయడం మరెవరి వల్ల సాధ్యం కాదని చాలా స్పష్టంగా చెబుతున్నాను. అప్పటి నుండి ఇప్పటి వరకూ బడుగు, బలహీన వర్గాల వారికి కాంగ్రెస్ పార్టీ చిరునామాగా పనిచేస్తున్న విషయాన్ని గమనించాలి.

అధ్యక్షా, నిన్న రాత్రి "బంగారు తల్లి" బిల్లును పాస్ చేసుకున్నాము. ఇది ఒక గొప్ప చట్టం. ఈ దేశంలో ఎవరూ చేయలేని చట్టం. మహిళను అత్యున్నత స్థానానికి తీసుకెళ్లడం కోసం, భ్రూణహత్యలు జరగకుండా ఉండాలని ఈ చట్టం తీసుకురావడం జరిగింది. ఆడశిశువులను కాపాడి, జీవితంలో వారి కాళ్ల మీద వారు నిలబడే స్థాయికి ఎదగాలని తీసుకొచ్చిన చట్టం ఇది. ప్రతిపక్షాలు ఆ చట్టాన్ని ఆమోదించే సమయానికి సభలో లేకుండా, పలాయనం చిత్తగించాయి. ఇది దురదృష్టం. మంచి పనులు చేస్తే చూడలేరు. నిన్న రాత్రి ఆ బిల్లును పాస్ చేసినప్పుడు, ఈ సభలో సభ్యులుగా ఉన్నందుకు నిజంగా గర్వంగా ఉందని తెలియజేస్తున్నాను. నేను చాలా సంతోషపడుతున్నాను. దళితులు, గిరిజనుల గురించి ఆలోచించిన ఈ ప్రభుత్వం, సమసమాజ స్థాపన జరగాలనే ఆలోచనతో 1974-75లోనే స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌ని తీసుకొచ్చారు. సబ్‌ప్లాన్ నిధుల మళ్లింపు జరుగుతుంది, నిధులు దుర్వినియోగానికి గురవుతున్నాయనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు, యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ గారి నేతృత్వంలో ఎస్.సి,

ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది సాధ్యమయ్యింది, మనకెందుకు సాధ్యం కాలేదని ఇతర రాష్ట్రాలు ఆలోచించే స్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చినందుకు, ఆ సమయంలో మనందరం చట్టసభలో సభ్యులుగా ఉన్నందుకు గర్వపడాలని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, "ఇందిరమ్మ కలలు" అని ఒక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఎస్.సి, ఎస్.టిలకు ధైర్యాన్ని ఇవ్వడం కోసం, ఈ ప్రభుత్వం మీకోసం ఉందని రుజువు చేయడానికి ఇందిరమ్మ కలలు అనే కార్యక్రమంలో భాగంగా మనందరం వాడలకు, గ్రామాలకు వెళ్లాం. ''మీకు మనోధైర్యం నింపే చట్టం వచ్చింది, మీరు దాని గురించి తెలుసుకోండని'' వారికి చెప్పడం జరిగింది. ఇందిరమ్మ కలలని ప్రభుత్వం ముందుకెళ్తుంటే, కొంతమంది పగటికలలు కంటున్నారు. పాదయాత్రలు చేసుకుంటూ తిరుగుతున్నారు. ప్రభుత్వానికి, ఇక్కడున్న మరికొన్ని పార్టీలకీ ఉన్న తేడా అదే. ఈ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ చట్టసభ నిలబడిందనడానికి నిన్న రాత్రి పాస్ చేసిన బంగారు తల్లి చట్టం, గతంలో పాస్ చేసిన ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టాలే నిదర్శనం. ఇవి చారిత్రాత్మక చట్టాలు. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టానికి సంబంధించి మా నాయకుడు చిరంజీవి గారు సోనియా గాంధీ గారి దగ్గరకు వెళ్లి పట్టుబట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో 02.12.2012 నాడు ఎస్.సి, ఎస్.టిలకు ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది. భవిష్యత్తులో కూడా సంక్షేమానికి సంబంధించిన పద్దులపై మాట్లాడేటప్పుడు ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ గురించి మాట్లాడక తప్పదని మనవి చేస్తున్నాను. అలాంటి గొప్ప చట్టాన్ని కిరణ్‌కుమార్ రెడ్డి గారు తీసుకొచ్చారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, హాస్టల్స్‌కి సంబంధించి ఒక గొప్ప కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా దీనిని తప్పకుండా అమలుచేయాలనే ఆలోచనతో ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ ఒక్క సంవత్సరమే రూ. 12,500/- కోట్లు ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కి సంబంధించి ఖర్చుపెట్టే పరిస్థితి ఉంది. ఎస్.సి, ఎస్.టిలకు విద్యుత్ బకాయిలు రద్దు చేశారు, యాభై యూనిట్ల వరకూ ఉచిత కరెంట్‌ను ఇవ్వడానికి రంగం సిద్ధం చేశారు. వందలాది హాస్టల్స్‌ను ఈ ప్రభుత్వం నెలకొల్పబోతోంది. ఎస్.సి, ఎస్.టిలు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారని, ఎస్.సిలకు రూ. 1,00,000/-, ఎస్.టిలకు రూ. 1,05,000/-, ఇతరులకు రూ. 70,000/- హౌసింగ్ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటే ఎవరైనా హర్షించాలి. ఇలాంటి సాహసోపేత నిర్ణయాన్ని తీసుకున్నందుకు ఈ ప్రభుత్వాన్ని, కిరణ్‌కుమార్ రెడ్డి గారిని అభినందించాలి.

అధ్యక్షా, చేనేత కార్మికులకు గతంలో ఎప్పుడైనా రుణమాఫీ చేశారా? ఈ ప్రభుత్వం రూ. 163.71 కోట్లు చేనత వర్గాల కోసం రుణమాఫీ చేసిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 2004-12 మధ్యలో దాదాపు రూ. 48,377 కోట్ల బ్యాంక్ లింకేజ్‌ని మహిళా గ్రూపులు పొందగలిగాయి. 2004-12 మధ్యలో రూ. 10,554/- కోట్లు, పెన్షన్స్‌కి, రూ. 8811/- కోట్లు స్కాలర్‌షిప్స్‌కి, బియ్యం సబ్సిడీకి రూ.

10,000/- కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా సంక్షేమ రంగానికి ఏ ప్రభుత్వం ఖర్చుపెట్టలేనంతగా ఖర్చుపెట్టి చరిత్రను సృష్టించిందని తెలియజేస్తున్నాను. ఎస్.సి, ఎస్.టిలకు భూములను పంచుతూ, వాటిని సాగులోకి, వినియోగంలోకి తీసుకురావాలని, ఆ కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలని రూ. 1838/- కోట్లు ఖర్చుపెట్టి, 10,00,000 ఎకరాల బీడు భూములను సాగులోకి తెచ్చే బృహత్తర కార్యక్రమం జరుగుతోంది.

గతంలో ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలను తీసివేశారు, కార్పొరేషన్లను తీసివేశారు, ఉన్న ఉద్యోగులకు భద్రతను కల్పించలేదు. కిరణ్‌కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్ని వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారో ఒకసారి అందరూ ఆలోచించాలి. ప్రభుత్వ నోటిఫికేషన్ల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూసి ఏజ్ బార్ అయిన నిరుద్యోగులు కొన్ని వేల మంది ఉన్నారు. ఆ విధంగా కాకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను తీర్చడమే కాదు, యువతలో కొత్త ఆశను చిగురింపచేసిన ఘనత కిరణ్‌కుమార్ రెడ్డి గారికి దక్కుతుందని తెలియజేస్తున్నాను. 2009 నుండి రాష్ట్రంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, ఎన్ని రాజకీయ అవాంతరాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా, గత ప్రభుత్వాల పనితీరుతో పోలిస్తే 2009 నుండి ఇప్పటివరకూ ఈ ప్రభుత్వ పర్‌ఫార్మెన్స్ చాలా బాగుందని తెలియజేస్తున్నాను. ఇది ఎవరైనా సరే గమనించవలసిందే. ఖచ్చితంగా చరిత్రలో నమోదు చెయ్యదగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పుట్టిన వెంటనే శిశువులు చనిపోతున్న పరిస్థితి దేశంలో ఉంది. వేలాది మంది శిశువులు పోషకాహార లోపంతో చనిపోతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని "ఇందిరమ్మ అమృత హస్తం" అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చిన్న అంశాల దగ్గర నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్ వరకూ ఏ అవసరాన్ని విస్మరించకుండా ప్రతి మహిళ, ప్రతి కుటుంబం లబ్ది పొందే విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేస్తుంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని ఆందోళన చేస్తున్న సమయంలో, ప్రతి ఒక్కరూ ఆవేదన చెందుతున్న సమయంలో ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని చేపట్టి నిత్యావసర వస్తువులను చౌకధరలకు ప్రతి నెలా అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమ కార్యాచరణకు పూనుకుంటుంటే, విమర్శలు వస్తూనే ఉన్నాయి. కొంతమంది కావాలని విమర్శలు చేస్తున్నారు. "బంగారు తల్లి" బిల్లుకి సంబంధించి చాలా మంది మాట్లాడినప్పుడు విమర్శలు వచ్చాయి.

మ.12.20

నేను ప్రత్యేకించి ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడిన తరవాత గతంలో ఆయన ఏమి మాట్లాడారో చూసినప్పుడు చాలా ఆశ్చర్యంగా అనిపించింది. విపక్షనేతగా చంద్రబాబుకు శిక్షణ అవసరం – గాలి ముద్దుకృష్ణమ నాయుడు; చంద్రబాబు సారథ్యంలో ప్రధాన ప్రతిపక్ష అన్ని రంగాల్లో విఫలమైంది

– గాలి ముద్దుకృష్ణమ నాయుడు; బాబు మైండ్‌సెట్ మారాలి – గాలి ముద్దుకృష్ణమ నాయుడు; ప్రతి దానికీ రాజకీయమేనా – గాలి ముద్దుకృష్ణమ నాయుడు.........

(సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయడుచే అంతరాయం)

బాబు రాష్ట్రాన్ని వీడితేనే వర్షాలు – గాలి ముద్దుకృష్ణమ నాయుడు, ఎన్ని ఫ్రంట్‌లు, ఎన్ని సార్లు – బాబుపై ముద్దు విమర్శలు; సింగపూర్‌లో బాబుకు హోటల్ – గాలి ముద్దుకృష్ణమ నాయుడు; అసత్య ప్రచారం వద్దు, తెరాస నీ నుంచే పుట్టింది – గాలి ముద్దుకృష్ణమ నాయుడు.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

ఇప్పటికైనా చంద్రబాబు నాయుడికి శిక్షణ ఇచ్చారో, లేదో వారిని చెప్పమనండి. అక్కడ కూర్చొన్నప్పుడు ఒక మాట, ఇటు కూర్చొన్నప్పుడు ఒక మాట.........

(నీవు ఏ పార్టీ నుంచి వచ్చావు చెప్పు అని తెలుగుదేశం సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు)

నేను రికార్డెడ్‌గా చెబుతున్నాను. నేను అబద్ధాలు చెప్పడం లేదు. తెలంగాణను నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వంపై విమర్శలా, ''ప్రాంతీయ అసమానతలు రెచ్చగొట్టింది చంద్రబాబు నాయుడు – గాలి ముద్దుకృష్ణమ నాయుడు'', '' సహకార సంఘాలను నిర్లక్ష్యం చేసింది తెలుగుదేశం పార్టీ – గాలి ముద్దుకృష్ణమ నాయుడు'' ఓర్వలేక పునరంకిత సభపై విమర్శలా – గాలి ముద్దుకృష్ణమ నాయుడు;....... ఇలా ముద్దుకృష్ణమనాయుడు గారు మాట్లాడారు. ముద్దుకృష్ణమ నాయుడు గారు చాలా సీనియర్ నాయకులు. ఇంకా దారుణమేమంటే చంద్రబాబు నాయుడు గారు ఇపుడు సభలో లేరు. ఆయనంటే మాకందరికీ చాలా గౌరవం. ఈ పక్షాన కూర్చున్నప్పుడు చంద్రబాబు నాయుడు గారిపై ఆయన చేసిన కామెంట్స్ గురించి చెప్పాలంటే బాబును జైలులో పెట్టాలని కూడా అన్నారు. ఏమిటి సార్ ఇది? ఇక్కడ ఉంటే ఒకటి, అక్కడ ఉంటే ఒకటి. వారు అక్కడ ఉండి మాట్లాడిన దానికి, ఇక్కడ ఉండి మాట్లాడిన దానికి తేడా, వ్యత్యాసం ఉండడం ఏమిటి? తొమ్మిదేళ్ల సుదీర్ఘమైన పాలనలో పెద్దఎత్తున మానవహక్కుల ఉల్లంఘనలు జరిగాయి కాబట్టి చంద్రబాబు నాయుడును జైలులో పెట్టి ఉండాల్సిందని కూడా సీనియర్ శాసనసభ్యులు ముద్దుకృష్ణమ నాయుడు గారు అన్నారు.

MR.DEPUTY SPEAKER: Please go on with the subject. Please do not get into personal. You talk on Welfare.

శ్రీ కె.కన్నబాబుః నిన్న బిల్లు విషయంలో జరిగిన సంఘటనల తరవాత ఆయన చేసిన కొటేషన్స్ చెపుతాను. విమర్శలకోసం విమర్శలు చేయడం మానుకోవాలి. అటు ఉంటే ఈ పక్షాన్ని, ఇటు ఉంటే ఆ పక్షాన్ని విమర్శలకోసం విమర్శలు చేయకూడదు. అందుకోసం నేను ఈ మాటలు చెపుతున్నాను. ఇంకా చాలా ఉన్నాయి. దేశం హయాంలో అవకతవకలు జరగకుండా ప్రభుత్వ విచారణకు ఎందుకు చంద్రబాబు నాయుడు గారు వెనకాడుతున్నారని ముద్దుకృష్ణమ నాయుడు గారు అడిగారు.

MR.DEPUTY SPEAKER: Please do not get into personal.

శ్రీ కె.కన్నబాబుః ఇంకా ఘోరమేమంటే చంద్రబాబు నాయుడు గారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ఉంటే ముద్దుకృష్ణమ నాయుడు గారు పిసిసి అధికార ప్రతినిధిగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రులకు, శాసనసభ్యులకు, పార్టీ నాయకులకు పబ్లిక్‌గా మాట్లాడే అవకాం ఉండదని వారే మా దగ్గర బాధపడేవారని ముద్దుకృష్ణమ నాయుడు గారు అన్నారు. ఇక్కడ ఉన్నప్పుడు ఎలాంటి కామెంట్లు చేశారో అక్కడున్నప్పుడు అంతే దారుణంగా ఇటువైపు కామెంట్స్ చేస్తున్నారు. ఇది కరెక్ట్ కాదని చెబుతున్నాను. వారు నిన్న సాయంత్రం సభలో ఉంటే చెప్పవచ్చు, కానీ వారు వాకౌట్‌చేయడం వల్ల నేను చెప్పలేకపోయాను. కాబట్టి ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Kannababu garu, you go on with the Welfare. దాని గురించే మాట్లాడండి. Let us not get into personal.

శ్రీ కె.కన్నబాబుః నేను సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ అయి మాట్లాడతాను. ఇవన్నీ నేనెందుకు ప్రస్తావించానంటే రాష్ట్రంలో అద్భుతమైన సంక్షేమ పథకాలు అమలు జరుపుతుంటే వాటి గురించి మాట్లాడాలి. చంద్రబాబు నాయుడు గారంటే మా అందరికీ గౌరవం. ఈ రాష్ట్రానికి తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడుగా పనిచేశారు. కాబట్టి వారంటే మా అందరికీ గౌరవముంది. ఇటువైపు కూర్చొన్నప్పుడు ఒక మాట, అటుపక్క కూర్చొన్నప్పుడు మరొక మాట పెద్దలు మాట్లాడుతుంటే మా లాంటి కొత్త శాసనసభ్యులం గందరగోళంలో పడుతున్నాం. ఆ పరిస్థితి రాకూడదని చెబుతున్నాను. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమంటేనే ప్రజల సంక్షేమం చూసే పార్టీ కాబట్టి ఈ రోజు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే చూసి దేశమంతా ఇలాంటి కార్యక్రమాలు ఏ విధంగా సాధ్యమవుతున్నాయా, బ్రహ్మాండంగా చేస్తున్నారని అభినందిస్తున్న ధోరణిలో ఉన్నప్పుడు ప్రధాన ప్రతిపక్ష పార్టీ కూడా ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి ఇలా వ్యవహరిస్తున్నారు. బంగారు తల్లి లాంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టినా కూడా వాటిని అమలుచేసే ధోరణిలో ఏమైనా సలహాలు, సూచనలు ఇవ్వాల్సి ఉన్నా కావాలని విమర్శలకోసం విమర్శలు చేస్తున్నారు తప్ప మరేమీ లేదు. ఇలా చేస్తే ఇక ముందు మనకు మాట్లాడే అవకాశం కూడా ఉండదని చెబుతున్నాను.

(INTERRUPTIONS FROM SRI RAVULA CHANDRASEKHAR REDDY)

MR.DEPUTY SPEAKER: I will give you mike. Now please sit down. (Addressing Sri Ravula Chandrasekhar Reddy)

శ్రీ కె.కన్నబాబుః అధ్యక్షా, నేను వాస్తవాలే చెప్పాను, కల్పితాలు చెప్పలేదు. దానిని మీరు గమనించాలి. మరలా సబ్జెక్ట్‌లోకి వస్తాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ కె.కన్నబాబుః గతంలో కన్నా ప్రస్తుతం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు బాగా అమలు జరుగుతున్నాయి. ఇంకా ఉత్తమమైన ఫలితాలు వస్తాయనడానికి చాలా ఉదాహరణలున్నాయి.

MR.DEPUTY SPEAKER: What is your point of order?

SRI RAVULA CHANDRASEKHAR REDDY: Under Rule 342, a point of order may be raised in relation to the business before the House at the moment. ఈరోజు మనం సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన డిమాండ్ మీద చర్చిస్తున్నాం. చంద్రబాబు నాయుడు గారి గురించి, ముద్దుకృష్ణమ నాయుడు గారు చేసిన కామెంట్స్ అందులో భాగమని వారి వాదన.

MR.DEPUTY SPEAKER: You are also getting deviated. You mention your point or order.

SRI RAVULA CHANDRASEKHAR REDDY: Is it the business before the House? I want to straighten the records. ఇక్కడ ఇప్పుడు ముద్దుకృష్ణమ నాయుడు గారు గతంలో చంద్రబాబు నాయుడు గురించి చేసిన కామెంట్స్‌కు ప్రస్తుత సబ్జెక్టుకు సంబంధముందా? చిరంజీవి గారు పెట్టిన పార్టీని ఏమి చేశారంటే కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు.*** • మనం చూశాం. *** పీఆర్పీ నుంచి ఉదయించే సూర్యుని గుర్తుపై ఎన్నికైన సభ్యులు సూర్యుడు అస్తమించిన తరవాత అటువైపు వెళ్లిపోయారు. అసలు సబ్జెక్టును వదలివేసి వ్యక్తిగత ధూషణలతో కొటేషన్లు చెబుతున్నారు. నేను కూడా వారి మీద 150 చెప్పగలను. దానిమీద ప్రత్యేకంగా డిబేట్ పెడతామంటే మేం సిద్ధంగా ఉన్నాం. పీఆర్పీలోని సభ్యులు మూడు ముక్కలై కూర్చున్నారు. ఆ పార్టీలో.......

(మైక్ కట్ చేయబడింది)

MR.DEPUTY SPEAKER: Please sit down Kannababu garu………..

• Expunged as ordered by the Chair

(శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు తనకు మాట్లాడే అవకాశమివ్వాలని కోరసాగారు)

శ్రీ కె.కన్నబాబుః అధ్యక్షా, నేనేమీ డీవియేట్ కావడం లేదు. చంద్రబాబు నాయుడు గారి మీద అంత దారుణమైన కామెంట్స్ చేశారని మాట్లాడాను తప్ప నేనింక ఏమీ మాట్లాడలేదు. ఆయన వారి మీద దారుణమైన కామెంట్స్ చేశారు. అయినప్పటికీ చంద్రబాబు నాయుడు గారు ఆయనను పక్కన కూర్చోబెట్టుకున్నారు కాబట్టే నేను ప్రస్తావించాల్సి వచ్చింది. నేను డీవియేట్ కావడంలేదు. కావాలని వివాదాస్పదం చేయదలచుకోలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ముద్దుకృష్ణమ నాయుడు గారు వారి పక్కన కూర్చొన్న నర్సింహులు గారి మీద కూడా కామెంట్ చేశారు. ఆ వివరాలు కూడా నా దగ్గర ఉన్నాయి. చదవమంటే చదువుతాను.

MR.DEPUTY SPEAKER: Kannababu garu, you talk on the welfare.

శ్రీ కె.కన్నబాబుః అధ్యక్షా, నేనేమీ డీవియేట్ కావడంలేదు. సంక్షేమ కార్యక్రమాల మీదే మాట్లాడతాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు "ఛాలెంజ్ చేస్తున్నాను, చెప్పు" అని అన్నారు)

నర్సింహులు గారూ, నేను మంచిగానే చెబుతున్నాను. మీ మీద కూడా కామెంట్స్ చేశారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఈ ప్రభుత్వ పాలన ప్రజా వ్యతిరేకమైన పాలన కాదు. ప్రజల సంక్షేమాన్ని అడుగడుగునా చూస్తున్న పరిపాలన అని చెప్పే ఉద్దేశంతో మాట్లాడుతున్నాను. ఇందిరమ్మ బాట, ప్రజాపథం, రచ్చబండ, హౌసింగ్ యూనిట్ పెంపు, రైతులకు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, కౌలు రైతుల గుర్తింపు, ఇందిర జల ప్రభ, మీసేవ, గ్రీన్ ఛానల్, మిల్క్ మిషన్, ఆరోగ్యశ్రీ విస్తరణ, రూపాయికే కిలో బియ్యం, హైదరాబాద్ నగరాభివృద్ధి పథకం, ఇందిరమ్మ అమృత హస్తం, అమ్మ కొంగు, పాఠశాలల అభివృద్ధి, ఫీజ్ రీయింబర్స్‌మెంట్, రాజీవ్ విద్యా దీవెన, రాజీవ్ యువకిరణాలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, బంగారు తల్లి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్.

అధ్యక్షా, ఈ నాలుగేళ్ల కాలంలో ఎన్నో కార్యక్రమాలు చేసారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, ఎన్ని రాజకీయ ఒడిదుడుకులు వచ్చినా, ఎంత మంది ప్రభుత్వాన్ని కూలదోయాలని చూసినా ఎక్కడా ఒడిదుడుకులు లేకుండా తన పని తాను – ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకు పోయిందని చెప్పడమే నా ఉద్దేశం. సంక్షేమం, అభివృద్ధి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్లు. ఆ రెండు కళ్లతో ఇవేళ ఈ సమాజాన్ని నిండుగా చూస్తూ ఏ ఒక్కరికీ అన్యాయం చేయకుండా, సాధ్యమైనంత వరకూ మేలు చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తోంది. అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఇక్కడే కాదు, కేంద్రంలో కూడా ఉంది. విద్యా హక్కు చట్టం ఎవరు తెచ్చారు, ఉపాధి హామీ చట్టం ఎవరు తెచ్చారు? ఇలాంటి గొప్ప చట్టాలు తెచ్చిన ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంది. సార్, ఈ సందర్భంగా నేను ఒక విషయం చెబుతున్నాను. ఇంతకు ముందు కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లాము. మరలా ఈ సంక్షేమం సందర్భంగా మరొకసారి తెలియచేస్తున్నాను. అధ్యక్షా, వికలాంగుల పెన్షన్లకు సంబంధించి వారికి న్యాయం చేయాలని గతంలో చాలా మంది శాసన సభ్యులము ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగింది. ఆయన కూడా హామీ ఇచ్చారు. సంక్షేమం సందర్భంగా మాట్లాడుతున్నాను కాబట్టి మరొకసారి ఆయన దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఏ వర్గాన్నీ విస్మరించకుండా ప్రతీ వర్గానికి న్యాయం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో కూడా ఇంకా మెరుగైన పరిపాలనను, మెరుగైన ఫలితాలను అందించగలదని నమ్ముతూ ఈరోజు సభలో పెట్టిన ఈ సంక్షేమ పద్దును పూర్తిగా విశ్వసిస్తూ, మద్దతిస్తూ ముగిస్తున్నాను. థాంక్యూ వెరీ మచ్.

MR.DEPUTY SPEAKER: Gunda Mallesh garu, on Welfare....

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా,

MR.DEPUTY SPEAKER: Muddukrishnama Naidu garu, please sit down. Leave it at that.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః (మైకు లేకుండా)సార్ నా పేరు తీసారు. నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

(టిడిపి సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుకి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

MR.DEPUTY SPEAKER: Muddukrishnama Naidu garu, you are a Senior Member. Please sit down.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః (మైకు లేకుండా)సార్, కన్నబాబు గారు నా పేరు పదే పదే ప్రస్తావించారు. నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ముద్దుకృష్ణమ నాయుడు గారూ, మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: సార్, కన్నబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఆరోజున తెలుగుదేశం పార్టీ మీద, విధానాల మీద నేను విమర్శించిందంతా ఈరోజు సభలో చదివారు. నేను ఆరోజు ఆ విధంగా విమర్శ చేసి, ఈరోజు ఈ విధంగా మమ్మల్ని విమర్శ చేస్తారా అని వారు చెప్పారు. సార్, ఈదేశంలో అటు కేంద్రంలో చూసుకున్నా, ఇటు రాష్ట్రంలో చూసుకున్నా పార్టీలు మారడమనేది ఒక పెద్ద నేరంగా అనుకుంటున్నారు. కన్నబాబు గతంలో ఏపార్టీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా, కాంగ్రెస్ పార్టీ విధానం నచ్చక చిరంజీవి గారు పి.ఆర్.పి.పార్టీ పెడితే ఆ పార్టీలో ఆయన శాసన సభ్యులయ్యారు. వాళ్లకు చేతకాక, ***[•] వీళ్లు నేను పార్టీ మారడాన్ని గురించి చెబుతారా? సార్, ఆరోజున పరిస్థితి ఏమిటంటే స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు చనిపోవడం, మా పార్టీలో చీలికలు రావడం, ఆరోజు మేము ఒక వర్గంలో ఉండిపోవడం, దాని తరువాత మేము బయట ఉంటే ఆరోజు కాంగ్రెస్ పార్టీ నుంచి విజయభాస్కర్ రెడ్డి గారు, రాజశేఖర్ రెడ్డి గారు మా యింటికి ప్రతినిధులను పంపించి ''మీరు మా పార్టీలోకి రావాలి, మా పార్టీని గెలిపించాలని'' మైసూరా రెడ్డి గారు, ఇదే గిరీష్ సంఘి గారు పదే పదే బ్రతిమిలాడి నన్ను పార్టీలోకి చేర్చుకున్నారు. 1999వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఓడిపోయాను. తరువాత జిల్లా పరిషత్ ఎన్నికలు వస్తే నా నియోజక వర్గంలో ఆరు సీట్లుంటే అయిదు జెడ్పీటీసీలను నేను గెలిపించాను. ముఖ్యమంత్రి గారికి ఈ విషయాలన్నీ తెలుసు. 33 మంది గెలిచినప్పుడు నా కృషి వల్లనే జిల్లా పరిషత్ వచ్చింది. దాదాపు ఆరు సీట్లలో అయిదు నేను గెలిపించాను. అంతే కాకుండా 2004వ సంవత్సరం ఎలక్షన్లకు ముందు వెదురుకుప్పం సీటుకి ఎలక్షన్లు వస్తే, కాంగ్రెస్ పార్టీ కేవలం బి.ఫారమ్ ఇచ్చింది అయినా నేను కష్టపడి 8,500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే దానిని, గులాం నబీ ఆజాద్ గారు గానీ, డి.శ్రీనివాస్ గారు గానీ అది వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి కృషిగానే చెప్పుకుని నన్ను పావుగా వాడుకుని మీరు లబ్ధి పొంది ఈరోజు ప్రభుత్వాన్ని నడుపుతున్నారే తప్ప చంద్రబాబుని ఓడించే శక్తి మీకు ఎప్పుడూ లేదు. 2020 అంటే చంద్రబాబుని చూసి మీరు ***[•] భయపడ్డారు. చంద్రబాబు నాయుడి మీద ఒక స్టేట్‌మెంటు ఇవ్వాలంటే మీకెవరికీ దమ్ములు లేకుండా మీరున్నారు. ఆరోజు ధైర్యం నేనిచ్చాను. 2004 లో తెలుగుదేశం వాళ్లు 75 మంది బయటకు వస్తే మీరు అధికారంలోకి వచ్చారు తప్ప సొంతంగా మీరెప్పుడూ అధికారంలోకి రాలేదు.

MR.DEPUTY SPEAKER: Muddukrishnama Naidu garu, please sit down.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వాళ్లం 74 మందిమి 2004లో ఎంఎల్ఏల మయ్యాము. ముఖ్యమంత్రి గారిని కూడా అడుగుతున్నాను, మీరు నా గురించి చెబుతున్నారు.

[•] Expunged as ordered by the Chair
[•] Expunged as ordered by the Chair

ఈరోజు ఎక్కడుంటే అక్కడ నిజాయితీగా పని చేస్తున్నాను. నేను ఎనిమిది నెలలకు ముందే కాంగ్రెస్ పార్టీ చేసే అవినీతిని, అక్రమాలను, భూకబ్జాలను వాళ్ల గనుల దోపిడీని చూసి ఆ పార్టీకి రాజీనామా చేసి నాకు ఎంఎల్‌సీ ఇస్తామన్నా కూడా నాకు వద్దు, ఈ అవినీతి పార్టీలో ఉండనని, నా ఎంఎల్‌ఏ పదవికి రాజీనామా చేసి నేను తెలుగుదేశం పార్టీలో చేరాను తప్ప వీళ్ల మాదిరిగా నేను కక్కుర్తి పడి పోలేదు, *** అయ్యా, ముఖ్యమంత్రి గారూ ఈ విషయంపై చర్చ పెట్టండి, అసెంబ్లీ సమావేశాలను పొడిగించండి, పది రోజులైనా సరే మా విధానాలేమిటో, మా క్యారెక్టర్ ఏమిటో మేము చెబుతాము, మీ క్యారెక్టర్ ఏమిటో మీరు చెప్పుకోండని నేను ఛాలెంజ్ చేశాను. అది చెప్పకుండా ముఖ్యమంత్రి గారు దొంగచాటుగా కన్నబాబు లాంటి *** పెట్టి నన్ను తిట్టిస్తున్నారు. ఒక *** వలన ఆయన కూడా హోల్‌సేల్‌గా *** అయిపోయారు. కనీసం రాజీనామా ఇచ్చే ఇంగిత జ్ఞానం కూడా లేని, మరలా గెలిచే పరిస్థితి లేని కన్నబాబు నుండి నీతులు నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. మాకు కూడా రాజకీయ జీవితం ఉంది. మేమూ నిజాయితీగా బ్రతికాము. ఆరు పర్యాయాలు శాసన సభ్యుడిగా నన్ను ప్రజలు ఎన్నుకున్నారని అంటే....

(మైకు కట్ చేయబడింది).

MR.DEPUTY SPEAKER: Enough. Please sit down. Please take your seat. Let us go on Welfare. Please sit down. I cannot run the House like this. Please sit down. రాష్ట్ర సంక్షేమం గురించి మాట్లాడుకుందాము. దానిని వదిలేసి ఇవన్నీ మాట్లాడుకుంటే ఎట్లా? వెంకట వీరయ్య గారూ, మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః మైకు ఇవ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కూర్చోండి ముద్దుకృష్ణమ నాయుడు గారూ..... వెంకట వీరయ్య గారూ మాట్లాడండి. రాష్ట్ర సంక్షేమం గురించి మాట్లాడుకోవలసిన ఈ సభలో అదంతా వదిలేసి వేరే విషయాలు మాట్లాడుకుంటే ఎలా?

మ.12.40

MR.DEPUTY SPEAKER: Don’t you think that it is a serious subject?

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి)ః సార్, రెండు నిమిషాలు మైకివ్వండి.

MR.DEPUTY SPEAKER: Please resume your seat. I will give the mike.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః సార్, ముద్దుకృష్ణమ నాయుడు గారికి రెండు నిమిషాలు మైకివ్వండి. కంక్లూడ్ చేస్తారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః సార్, రెండు నిమిషాలు మైకివ్వండి సార్.

MR.DEPUTY SPEAKER: I will give the mike. Please resume your seats. It is a serious subject. Muddukrishnama Naidu garu, please conclude your speech and resume your seat.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః సార్, మేమే కాదు. జైపాల్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీని, సోనియా గాంధీని గతంలో ఎట్లా విమర్శించారు! ఈ రోజు ఆయన కేంద్రంలో మంత్రిగా లేరా? ఉపేంద్ర గారు సోనియా గాంధీని ఎట్లా విమర్శించారు! మరి ఆయన్ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదా? ఇవన్నీ చరిత్రలున్నాయి. టిక్కెట్లు అమ్ముకున్న పార్టీ పీఆర్పీ పార్టీ. ప్రాపర్టీస్ హోల్‌సేల్‌గా అమ్ముకున్న పార్టీ పీఆర్పీ పార్టీ. అలాంటి పార్టీ నుండి వచ్చిన వ్యక్తి ఈ రోజు నా మీద అభియోగాలు చేస్తున్నారు.

(మైకు కట్ చేయబడింది)

శ్రీ వట్టి వసంత కుమార్ (పర్యాటక మరియు సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, ప్రజా సంక్షేమం గురించి, వెల్ఫేర్ స్కీమ్స్ గురించి, అభివృద్ధి గురించి మనం ఇంత సీరియస్‌గా మాట్లాడుకుంటుంటే, ఆయన వ్యక్తిగత సంక్షేమం గురించి, వ్యక్తిగత చరిత్రల్ని ఆన్ రికార్డ్ చెప్పడం ద్వారా సభా సమయాన్ని వృధా చేయడం బాగా లేదు. పైపెచ్చు అన్‌పార్లమెంటరీ ల్యాంగ్వేజ్ వాడుతూ....

MR.DEPUTY SPEAKER: We will set right the records.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అన్‌పార్లమెంటరీ పదాలు ఏం వాడానో చెప్పండి.

శ్రీ వట్టి వసంత కుమార్ః మీరు అన్‌పార్లమెంటరీ మాట్లాడారు. సార్, మళ్లీ నేను ఆ భాషని వాడటానికి సిద్ధంగా లేను. దయచేసి, మీరు రికార్డుల నుండి వాటిని తొలగించండి.

MR.DEPUTY SPEAKER: I will make an appeal to all the Members that please don’t get into personal allegations.

శ్రీ వట్టి వసంత కుమార్ః అంతేకాదు అధ్యక్షా, స్పీకర్ స్థానాన్ని ఈ రకంగా ఫోర్స్ చేసి, బలవంతంగా మీరు కూర్చోమన్నా కూర్చోకుండా మళ్లీ మైకిచ్చే వరకు ఒకరికొకరు తోడుగా నలుగురైదుగురు నిలబడి ఈ రకంగా ప్రెజరైజ్ చేయడం బాగాలేదు. దయచేసి ఇటువంటి వాటికి మీరు ఈల్డ్ కాకూడదని తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః వెంకట వీరయ్య గారూ...

శ్రీ ఎస్. వెంకట వీరయ్యః అధ్యక్షా....

(అధికార పక్ష సభ్యులు కొందరు తమ స్థానాల వద్ద నిలబడి, తమ పార్టీకి చెందిన సభ్యులు శ్రీ కె. కన్నబాబుకి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని ఉప సభాపతిని అభ్యర్థించసాగారు)

MR.DEPUTY SPEAKER: There is no end for it. Please resume your seats.

శ్రీ ఎస్. వెంకట వీరయ్యః అధ్యక్షా, దయచేసి డిమాండ్స్ మీద మాట్లాడకుండా, రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ మీద, ఇప్పుడు ఆ పార్టీలో వున్న వాళ్లు ఇతర పార్టీలో వున్నప్పుడు ఏమేం విమర్శలు చేసారో అవన్నీ చెప్పి సభా సమయాన్ని వృధా చేయడం మంచిది కాదు.

MR.DEPUTY SPEAKER: Veeraiah garu... one minute. I have to keep the House in order. ఒక్క నిమిషం... రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి మనం ఈ డిమాండ్స్ మీద మాట్లాడుతున్నాం. ఇది ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు, ప్రజలకు అందరికీ కూడా చాలా అత్యవసరమైన సబ్జెక్టు. ఈ విషయాలపై చాలా లోతుగా మాట్లాడుతున్నాం. దయచేసి దీని నుండి డీవియేట్ కావొద్దు. పర్సనల్ ఎలిగేషన్స్‌లోకి పోయి, రాష్ట్ర సంక్షేమాన్ని విస్మరించే పరిస్థితుల్లో మనం ఉండొద్దు. కన్నబాబు గారూ... మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః సార్, ఆయనకు అవకాశమిస్తే, తిరిగి నాక్కూడా అవకాశమివ్వాలి.

MR.DEPUTY SPEAKER: You want me to run the House like this. You have mentioned about him, so I am giving him the opportunity to speak.

SRI.G. MUDDU KRISHNAMA NAIDU: He has mentioned about me. So, again you have to give me the mike.

శ్రీ కె. కన్నబాబుః అధ్యక్షా.....

MR.DEPUTY SPEAKER: Don't get into personal allegations. Let's not deviate. Please confine to the Subject.

శ్రీ కె. కన్నబాబుః అధ్యక్షా, ఆయన మాట్లాడిన విషయాలపై నేను ఒక్కటే చెబుతున్నాను. గౌరవనీయులు చిరంజీవి గారి గురించి ఆయన చాలా అసభ్యకరంగా మాట్లాడారు. దయచేసి, ఆ పదాలను ఆయన విత్‌డ్రా చేసుకోవాలి. ఆయన గురించి మాకు తెలుసు. కనీసం మీరన్నా రికార్డుల నుండి తొలగించండి. ప్లీజ్ సార్. రికార్డుల నుండి వాటిని తొలగించండి. చిరంజీవి గారి గురించి చాలా దారుణంగా,

వ్యక్తిగతంగా మాట్లాడారు. ఆ నైతిక హక్కు వారికి లేదు. దయచేసి రికార్డుల నుండి ఆ పదాలను తొలగించండి.

రెండవదేమంటే ఆయన మాట్లాడిన మాటలు తప్ప, నేను వేరే విషయాలు ఇక్కడ ఉటంకించలేదు. కేవలం నేను ఆయన ఏం మాట్లాడారన్నది చెప్పాను. దానికే ఆయన ఇరిటేట్ అయిపోయి, చాలా మాట్లాడుతున్నారు. అధ్యక్షా, నేను ఒక్కటే చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం చిరంజీవి గారు ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారే తప్ప, వెన్నుపోటు పొడిచి అధికారం కోసం ప్రయత్నం చేయలేదు.

(మైకు కట్ చేయబడింది.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః వీరయ్య గారూ.... మాట్లాడండి.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి)ః అధ్యక్షా, దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టండి. ఈరోజు ప్రధానంగా డిమాండ్స్ మీద మనం మాట్లాడుతున్నాము. సోషల్ వెల్ఫేర్ మీద కానివ్వండి, హౌసింగ్ గాని, ఉమెన్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ కానివ్వండి, ఈ డిమాండ్స్ మీద మాట్లాడకుండా ఏ పార్టీ వ్యక్తి, ఏ పార్టీలో వున్నప్పుడు ఏమేం విమర్శలు చేశారనేది మాట్లాడి, విలువైన సభా సమయాన్ని ప్రక్కదారి పట్టించడం మంచిది కాదు. దయచేసి మనం ఈ రోజు డిమాండ్స్ వరకు పరిమితమై, మంచి ఉద్దేశంతో మనం మాట్లాడుకుంటే బాగుంటుందని నేను కోరుతున్నాను. అంతే తప్ప, డిమాండ్స్ పేరు మీద రాజకీయ విమర్శలు మాట్లాడి, ఎవరెవరు ఏమేం మాట్లాడారో మాట్లాడితే, కాంగ్రెస్ పార్టీ మీద ఈ పార్టీలో వుండి ఆ పార్టీలోకి వచ్చినప్పుడు ఏం మాట్లాడారో చెప్పి సభా సమయాన్ని వృధా చేయడం మంచి పద్ధతి కాదు. కాబట్టి, స్పీకర్ గారిని నేను కోరేదేమంటే – సభ్యులు మీరిచ్చిన డిమాండ్స్ మీదే మాట్లాడి సభా సమయాన్ని కాపాడాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇటీవల ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకున్నాం. తెలుగును మనం అధికార భాషగా చేసుకోవడం జరిగింది. కానీ, దురదృష్టమేమంటే ప్రభుత్వం ఇచ్చిన ఒక్క స్టాండింగ్ కమిటీ రిపోర్టు కూడా తెలుగులో ఇవ్వలేదు. ఈ విషయమై దయచేసి సభాపతి గారు ప్రభుత్వాన్ని ఆదేశించాల్సిన అవసరముంది. మనం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుకుని ఏ ఒక్కటి కూడా అధికార భాషైన తెలుగులో ముద్రించకుండా, మీరు ఇంగ్లీషులో స్టాండింగ్ కమిటీ రిపోర్టులు పెట్టడం మంచిది కాదు. తెలుగు భాషని కాపాడాలని కోరుతున్నాను. అధ్యక్షా, స్టాండింగ్ కమిటీ రిపోర్టులు మొత్తం తెలుగులో ఇచ్చేలా మీరు చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే, తెలుగు భాషని మనం గౌరవించుకోవాల్సిన అవసరముంది. రూ.21 కోట్ల పైచిలుకు డబ్బును ఈ ప్రపంచ తెలుగు మహాసభలకు వెచ్చించినట్లు చెప్పుకుంటున్నాము.

భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా తెలుగులో ఈ స్టాండింగ్ కమిటీ రిపోర్టులిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఏదేమైనా స్పీకర్ గారి ఆధ్వర్యంలో స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేసుకోవడం ఒక మంచి ప్రయత్నం. అందువల్ల ఈ స్టాండింగ్ కమిటీ రిపోర్టుల మీద/రికమెండేషన్స్ మీద ప్రభుత్వం యొక్క స్టాండ్ ఏమిటనేది మనకు స్పష్టం చేయాల్సిన అసరముంది. ఎందుకంటే పార్లమెంటులో స్టాండింగ్ కమిటీలు ఇచ్చిన రిపోర్టులలో 60 శాతం పైగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పరిస్థితి వుంది. అందువల్ల పేరుకి స్టాండింగ్ కమిటీలు వేసి, వాళ్ళిచ్చిన ఏ ఒక్క రికమెండేషన్‌ని కూడా పరిగణనలోకి తీసుకోకపోతే ఎన్ని స్టాండింగ్ కమిటీలు వేసినా లక్ష్యం నెరవేరదు. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు స్టాండింగ్ కమిటీ ద్వారా వివిధ అంశాల మీద సుమారుగా పన్నెండుకు పైగా సలహాలను/రికమెండేషన్స్‌ని గవర్నమెంటుకు ఇవ్వడం జరిగింది. ఈ రికమెండేషన్స్‌ని సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు ఏం చేయబోతున్నారనేది చెప్పాలి. నాకు తెలిసినంత వరకు సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు ఈ సభలో ఉన్నట్టు లేరు. ఎందుకంటే ముఖ్యమైన డిమాండ్స్ మీద చర్చ జరుగుతున్న సందర్భంలో సంబంధిత మంత్రి గారు వున్నారో, లేరో, మరి మేము మాట్లాడే విషయాలను ఎవరు నోట్ చేసుకుంటున్నారో తెలియడం లేదు. ఈ డిమాండ్స్ మీద చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత మంత్రి సభలో లేకపోవడం, సభ్యులు చెప్పే సలహాలు, సూచనలకు ప్రభుత్వం ఎంత విలువిస్తుందనేది దీన్ని బట్టే అర్థమౌతోంది. దయచేసి నేను కోరేదేమంటే – ఈ స్టాండింగ్ కమిటీల పట్ల, కమిటీలిచ్చిన నివేదికలు/రికమెండేషన్ల పట్ల వాటిని ఆమోదిస్తున్నారో, లేదో ప్రభుత్వ వైఖరిని చెప్పాల్సిన అవసరముంది. పార్లమెంటులో ఒక మంచి సాంప్రదాయ ముంది. ఎందుకంటే, అక్కడ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్లు ఇచ్చిన నివేదికల్లో 60 శాతం పైగా ప్రభుత్వం ఆమోదించి అమలుజరుపుతున్నట్లుగా మేం మీతోబాటు రూల్స్ కమిటీలో పార్లమెంటుకు వచ్చిన సందర్భంగా ఆ రోజున స్టాండింగ్ కమిటీ ఛైర్మన్స్, లోక్‌సభ సెక్రటరీ జనరల్ చెప్పడం జరిగింది. పేరుకే స్టాండింగ్ కమిటీలు వేసి, ఈ నివేదికలు అమలు జరపకపోతే ఈ కమిటీలు వేసిన ఉద్దేశం నెరవేరదు. అందువల్ల స్టాండింగ్ కమిటీలు పరిపుష్టం కావాలంటే, ఈ కమిటీలు ఇచ్చిన నివేదికలను ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకుని, కమిటీ ఛైర్మన్లు ఇచ్చిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

స్టాండింగ్ కమిటీలో ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సంబంధించి మంచి రికమెండేషన్స్ ఇచ్చారు. ఈ రోజు పేరుకే ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ తప్ప, ఆచరణలో ఫైనాన్స్ లేదు, కేవలం బోర్డులు మాత్రమే వున్నాయి. ఈ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం పూర్తిగా నిర్వీర్యం కావడం జరిగింది. ఎస్సీల్లో ఆర్థిక అసమానతలు తొలగించడం కోసం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం రొటీన్‌గా జరిగే కార్యక్రమాలు కాకుండా, ఆర్థికంగా పరిపుష్టినిచ్చే కార్యక్రమాలు అమలు

జరిగినప్పుడే వారు ఆర్థికంగా, సామాజికంగా పైకొచ్చేందుకు అవకాశమున్నది. అందువల్ల రెగ్యులర్‌గా నడిచే కార్యక్రమాలతోబాటు, ఆర్థికంగా వారి స్థితిగతులను మార్చే కార్యక్రమాలను కూడా చేయాలని కేంద్ర ప్రణాళికా సంఘం ప్రభుత్వానికి నివేదికనివ్వడం జరిగింది. అందులో భాగంగా ఈ ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకాన్ని పెట్టాల్సిన అవసరముంది. ఇది గతంలో లేదు. భూములున్న చోట్ల బోర్‌వెల్స్ వేసుకోవడానికి నిధులిస్తున్నాము. రూ.1,50,000 ఒక్కొక్క బోరుకు ఖర్చవుతుంటే, కేవలం రూ.30,000 సబ్సిడీ క్రింద ఇచ్చి, మిగతాది బ్యాంకుల నుండి తెచ్చుకోమని చెబుతున్నారు. కానీ, ఏ ఒక్క బ్యాంకు కూడా ఎస్సీలకు కన్సెంట్ ఇచ్చే పరిస్థితి లేదు. అందుకనే, గతంలో ఏ రకంగానైతే సబ్సిడీ మార్జిన్ మనీ ఇవ్వడం జరిగిందో, గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటు ద్వారా 75 శాతం ఎస్సీ కార్పోరేషనే భరించి, 25 శాతం లబ్దిదారుడే భరించే పద్దతి ఏదైతే వుందో, ఆ పద్దతిని పునరుద్ధరించాల్సిన అవసరముంది.

మ.12.50

మీరు గొప్పగా చట్టం తెచ్చామని చెబుతున్నారు. కానీ మీరు పెట్టిన నిబంధన వల్ల రూ.30,000 అని మీరు సీలింగ్‌ని విధించడం వలన, క్రింది స్థాయిలో ఎస్సీలకు సంబంధించిన వ్యవసాయ అభివృద్ధి కోసం కావాల్సిన బోర్‌వెల్స్ మీద సీలింగ్‌ని విధించడం వలన, రూ.30,000 లను ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఇవ్వాలనే నిబంధన ఉండటం వలన  ఎక్కడా కూడా బోర్ వెల్స్‌ని వేయడం లేదు. అందుకని ప్రభుత్వం విధించిన సీలింగ్‌ని ఎత్తివేసి పాత పద్ధతి ద్వారా ఎస్సీ కార్పోరేషన్ ద్వారా బోర్లను వేసే దానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

ఈ రోజు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా నిర్వహించబడుతున్న ఇంజనీరింగ్  విభాగం పూర్తిగా అవినీతి మయమైపోయింది. దీని విషయంలో కమిటీ కూడా సిఫార్స్ చేసింది. మీరిచ్చిన హాస్టల్ బిల్డింగ్స్ కానివ్వండీ, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన అనేక పనుల్లో ఏ ఒక్కటి కూడా సక్రమంగా జరగకపోగా నూటికి ఎనభై శాతం పనులు జరగని పరిస్థితి ఉంది.  అందు వలన ఎస్సీ కార్పోరేషన్‌లో ఉన్న ఇంజనీరింగ్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ గానీ, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ గానీ ఈ యొక్క పనులను నిర్వహించే విధంగా చూడకపోతే మీరు ఇచ్చిన వసతి గృహాల నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు సక్రమంగా జరగడం లేదు.  నాసిరకమైన పనులు జరుగుతున్నాయి. సీక్రెట్ టెండర్లను నిర్వహించి కొంత మంది కాంట్రాక్టర్లకు ఇచ్చే పద్ధతి ఎస్సీ కార్పోరేషన్‌లో ఉన్న ఇంజనీరింగ్ విభాగం చేయడం వలన, ఈ రోజు పూర్తి స్థాయిలో పనులు జరగని పరిస్థితి ఉంది.  అందుకని ఆ యొక్క ఇంజనీరింగ్ విభాగాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం

ఉంది. దాని మీద అజమాయిషీ లేని పరిస్థితి ఉంది. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ఇంజనీరింగ్ వ్యవస్థ మీద ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా హాస్టళ్లకు సంబంధించి రూ.683 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తే కేవలం రూ.312 కోట్లను మాత్రమే ఖర్చు పెట్టిన పరిస్థితి ఉంది. చాలా చోట్ల హాస్టల్స్ సక్రమంగా లేవు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతి సదుపాయాలు లేవు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు లేవు. మరి పరిస్థితి ఈ రకంగా ఉంటే, మనం ప్రతిభ విద్యార్థుల పేరుతో కొంత మందిని కార్పోరేట్ కాళాశాలల్లో చేర్పిస్తున్నాం. గత మూడు రోజులుగా పత్రికల్లో అనేక కథనాలు వస్తున్నాయి. కార్పోరేట్ కాళాశాలల్లో ఏ రకమైన దుస్థితి ఉందో మనకు తెలుసు. కార్పోరేట్ కాళాశాలల్లో దుస్థితి ఆ రకంగా ఉన్నప్పుడు, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా ప్రతిభ కలిగిన విద్యార్థులను కార్పోరేట్ కాళాశాలలకు మనం పంపిస్తున్నాం. అక్కడ కార్పోరేట్ కాళాశాలకు వచ్చిన విద్యార్థులను సెక్షన్లుగా విభజించి, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు ద్వారా వెళుతున్న విద్యార్థులందరినీ ఒక విభాగంలో ఉంచడం ద్వారా అసమానతలకు గురి చేసే విధంగా కార్పోరేట్ కాళాశాలలు వ్యవహరిస్తున్నాయి. వాటి మీద నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రోజు ప్రైవేటు కాళాశాలల మీద నియంత్రణ లేదు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతులు లేవు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, బాత్‌రూమ్ వంటి సౌకర్యాలు లేవు. వాళ్లను తెల్లవారు జామున నాలుగు గంటలకు స్టడీ అవర్ పేరుతో నిద్ర లేపి, తక్కువ వసతులతో మరుగుదొడ్లు ఉండటం వలన, జైళ్లకంటే అధ్వాన్నమైన పరిస్థితుల్లో ప్రైవేటు కళాశాలలు నడిపించబడుతున్నాయి. ఆ ప్రైవేటు కళాశాలకు 'ప్రతిభ విద్యార్థుల' పేరుతో మన విద్యార్థులను పంపించడం వలన వారు ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకని కార్పోరేట్ స్థాయి విద్యను అందించే నిమిత్తం , సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారానే మోడల్ స్కూల్స్‌ని నిర్మించడం ద్వారా ప్రతిభ కలిగిన విద్యార్థులను పైకి తీసుకురావడం కోసం ప్రత్యేకమైన యంత్రాగాన్ని ఏర్పాటు చేయాలే తప్ప, నియంత్రణ లేకుండా జైళ్లకంటే అధ్వాన్నంగా ఉన్న ఈ ప్రైవేటు కార్పోరేట్ కళాశాలల్లో ఈ విద్యార్థులను చేర్చడం వలన ఏ రకమైన పరిస్థితి ఉత్పన్నమౌతోందో ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉన్నది.

ఏసీ ఒకచోట పెట్టి, గాలి అడకుండా విద్యార్థుల యొక్క ఆరోగ్యం దెబ్బతినే విధంగా ప్రైవేటు కళాశాలల వ్యవస్థ నడుస్తుంది. మరి ఆ రకమైన వ్యవస్థ నడుస్తున్నప్పుడు అందులోనే మన సోషల్ వెల్ఫేర్ విద్యార్థులను కూడా చేర్చడం వలన ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తున్నాయి. అందులోనూ సోషల్ వెల్ఫేర్ విద్యార్థులను సపరేట్ సెక్షన్‌లో పెడుతున్నారు. వివక్షను కొనసాగిస్తున్నారు. ఈ విధానం మీద ప్రత్యేకమైన దృష్టిని సారించాల్సిందిగా కోరుతున్నాను. మనం ప్రైవేటు కార్పోరేట్ కాళాశాలలకు

డబ్బులిచ్చి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను పంపుతున్నాం. అక్కడ వాళ్లను ఏ రకంగా వాళ్లు చూస్తున్నారు? ఏ రకమైన విద్య వారికి వస్తుందో పర్యవేక్షించే యంత్రాంగం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ దగ్గర ఉందా అని నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అందుకని మనం డబ్బులిచ్చి ప్రతిభ కలిగిన విద్యార్థులను కార్పోరేట్ కాళాశాలల్లో చేర్చి మన పనైపోయిందనే పద్ధతిలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వ్యవహరిస్తోంది. అందుకని వాటి మీద కూడా నియంత్రణ ఉండే విధంగా సోషల్‌వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నారు.

అదే విధంగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు ద్వారా '' సివిల్ రైట్స్ దినోత్సవం'' జరపాల్సిన అవసరం ఉంది. ఎస్సీలకు, ఎస్టీలకు జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా సివిల్ రైట్స్ దినోత్సవాన్ని జరపాలని చెప్పాము. ఏ కలెక్టర్ కూడా జిల్లా స్థాయిలో పట్టించుకోవడం లేదు. మూడు నెలలకు ఒకసారి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ మీద జిల్లా స్థాయిలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిబంధనను విధించింది. కానీ రాష్ట్ర స్థాయిలో 35 డిపార్ట్‌మెంట్లలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ని పట్టించుకోని పరిస్థితి ఉంటే జిల్లా స్థాయిలో ఏ రకమైన పరిస్థితి ఉంటుందో ప్రభుత్వం అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. అందుకని నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, తప్పనిసరిగా ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు జరుగుతున్న విధానాన్ని కలెక్టర్లు జిల్లా స్థాయిలో మూడు నెలలకు ఒకసారి మీటింగ్ పెడుతున్నారా లేదా? అనేది సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ గానీ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు గానీ పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. మండల స్థాయిలో సివిల్ రైట్స్ దినోత్సవాన్ని సక్రమంగా జరుపుతున్నారా లేదా చూడాల్సిన అవసరం ఉంది. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసుల విషయంలో ఏ రకమైన పరిస్థితులు ఉన్నాయో ప్రభుత్వం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌ని ఇతర రాష్ట్రాలు తెచ్చుకొంటున్నట్లుగా మన రాష్ట్రం, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు తెచ్చుకునే పరిస్థితి లేదు. అలాగే చర్మకారుల విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఉపకార వేతనాలు గత మూడు సంవత్సరాల నుండి రాకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దాని మీద కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. గతంలో 2010-11 సంవత్సరం వరకే చర్మకారుల విద్యార్థులకు ఉపకార వేతనాలను మంజూరు చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఆగిపోవడం జరిగింది. దాని మీద కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజు సబ్ ప్లాన్ నిధులను మనం ఖర్చు పెడుతున్నాము. ఈ సబ్‌ప్లాన్ నిధుల యొక్క కాంట్రాక్ట్ విధానంలో గానీ సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు చేసే విధానంలో గానీ ఎస్సీ ఎస్టీలను భాగస్వాములను చేసే ప్రక్రియ గురించి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు ఆలోచన చేసిందా అని

అడుగుతున్నాను. ఈ రోజు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటులో జరుగుతున్న పనుల్లో ఎస్సీలకు కానివ్వండీ, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న పనుల్లో ఎస్టీలకు భాగస్వామ్యం కల్పించకుండా ఓపెన్ కేటగిరిల్లో మీరు టెండర్లను పిలిచి మరలా పెద్ద కాంట్రాక్టర్లే వచ్చి వాళ్లే ఆర్థికంగా ధనవంతులు అయిన తర్వాత, ఈ సబ్‌ప్లాన్ యొక్క ఉద్దేశం ఏ విధంగా నెరవేరుతుంది? దానికి ఈ యొక్క సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు ఏ రకమైన యంత్రాంగాన్ని, ఏ రకమైన మెకానిజాన్ని ఏర్పాటు చేసింది? ఎస్సీలకు సంబంధించిన నిరుద్యోగ ఇంజనీర్లను గానీ, నిరుద్యోగ యువకులను గానీ ఈ పనుల్లో ఏ రకంగా భాగస్వాములను చేస్తున్నారో, ఆర్థిక పరమైన కార్యక్రమాల్లో ఎస్సీలను ఎస్టీలను మీరు భాగస్వాములను చేయకుండా, ధనవంతులకే అందులో అవకాశం కల్పించిన తర్వాత, ఆర్థికపరమైన పనుల మీద ఎస్సీ ఎస్టీల యొక్క స్థితిగతులను మార్చే కార్యక్రమాల్లో మీరు అవకాశం ఇవ్వకుండా, రొటీన్ పద్ధతిలో ఓపెన్ పద్ధతిలో మీరు టెండర్లను పిలవడం వల్ల సామాజిక అసమానతలు పెరిగే అవకాశం ఉన్నది. ఈ వ్యవస్థ మీద మీరు ఏ రకమైన మెకానిజం ప్రారంభించబోతున్నారో చెప్పాల్సిన అవసరం ఈ ప్రభుత్వం పైన ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా కులాంతర వివాహాలను జరుపుకునే వారికి సంబంధించి గత రెండు సంవత్సరాలుగా అనేక వేల అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. అవి ఎందుకు పెండింగ్‌లో ఉంటున్నాయి? మీరు ఎప్పుడో ఒకప్పుడు మీకు ఇష్టం వచ్చినప్పుడు డబ్బులు ఉన్నప్పుడు ఇచ్చే కార్యక్రమం మీద చేపడుతున్నారు. దాని మీద కూడా ఒక నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉంది.

అలాగే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కానివ్వండీ రామంతపూర్ మరియు బేగంపేట ప్రాంతాల్లో ఉన్న పబ్లిక్ స్కూల్స్‌లో ఏ రకమైన పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్నత పాఠశాల విద్యను అందించే నిమిత్తం ప్రాంతీయంగా కొన్ని పబ్లిక్ స్కూల్స్‌ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రొటీన్‌గా వాళ్ల మీద నియంత్రణ లేదు. ప్రత్యేకమైన స్టడీ అవర్స్ మీద దృష్టి పెట్టే పరిస్థితి లేదు. పబ్లిక్ స్కూల్స్‌కి మనం డబ్బులు ఇస్తున్నాం తప్ప, అందులో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వారు ఏ విధమైన విద్యను అందిస్తున్నారో పర్యవేక్షించే యంత్రాంగం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో లేదు. అందుకనే మనం పబ్లిక్ స్కూల్స్‌కి డబ్బులివ్వడమే కాకుండా అందులో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సక్రమంగా చదువుతున్నారా లేదా అనే విషయాలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది.

అదే విధంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అందించే ఏపీ స్టడీ సర్కిల్స్‌లో మెరుగైన సౌకర్యాలను కల్పించడం, ఎక్కువ మంది విద్యార్థుల కొరకు అవసరమైన సీట్లను పెంచే దాని కోసం, ఇంకా వారి ప్రతిభను వెలికి తీసే విధంగా, స్టడీ సర్కిల్ మీద ప్రత్యేకమైన దృష్టిని పెట్టాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.1.00

విద్యా హక్కు చట్టం వచ్చిన తర్వాత సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో లాటరీ సిస్టం పెట్టినందున ప్రతిభ కలిగిన విద్యార్థులకు కూడా సీట్లు రాని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల సీట్లు పెంచడం కోసం ఒక యంత్రాంగాన్ని మనం రూపొందించాల్సిన అవసరం ఉన్నది. లాటరీ సిస్టం వల్ల కొంత మంది విద్యార్థులకు ఇబ్బంది కలిగే పరిస్థితులు ఏర్పడ్డాయి. గతంలో సోషల్ వెల్ఫేర్ శాఖ హాస్టళ్లలో మంత్రులు, ఎమ్మెల్యేలు రెకమండ్ చేసినప్పటికీ పారదర్శకంగా సీట్లు కేటాయించే పరిస్థితి ఉండేది. విద్యార్థుల మార్కుల జాబితాలను కూడా నోటీస్ బోర్డులో ఉంచేవారు. ఇప్పుడు లాటరీ సిస్టం పెట్టడం వల్ల కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి. కాబట్టి, దీని మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టడం కోసం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ స్థాయి సంఘాలిచ్చిన సూచనలు, సలహాలను పాటించే విధంగా చూడాలి. అంతే కాకుండా సబ్‌ప్లాన్ నిధులు కూడా సక్రమంగా ఖర్చు అయ్యే విధంగా చూడాలి.

ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని మూడు ఎస్సీ, ఎస్టీ కాలనీలకు సంబంధించిన సి.సి రోడ్లను చేపట్టమన్నారు. ముందు మూడు తీసుకోమన్నారు ఆ తర్వాత ఒకటి తీసుకున్నప్పటికీ పనులు ఎక్కడికక్కడ అసంపూర్తిగా ఆగిపోయాయి. వాటి మీద కూడా స్పష్టతనివ్వాల్సిన అవసరం ఉన్నది. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా కూడా ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సి.సి రోడ్లు వేయడానికి కాలనీకి లక్ష రూపాయలు ఇచ్చే విధంగా గ్రామ సభలలో నిర్ణయిస్తున్నారు. కేవలం లక్ష రూపాయలతో పది మీటర్ల సి.సి రోడ్డు కూడా వెయ్యడానికి సరిపోదు కనుక అసంబద్ధమైన నిర్ణయాలు తీసుకోకుండా అన్ని ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలన్నీ అమలయ్యే విధంగా చూడాలి. సి.సి రోడ్లకు సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కూడా అనుసంధానం చేసుకొని మెరుగుపర్చే విధంగా చూడాలి. మొట్టమొదటిసారిగా ఎస్సీలకు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు బాలురు, బాలికలకు ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. గతంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి కూడా నిధులిచ్చేవారు. అవి ఇప్పుడు పూర్తిగా ఆగిపోయాయి. ఎస్సీలకు సంబంధించి వెయ్యి మంది జనాభా ఉన్నచోట కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలి. మీరు చేసే ప్రతి కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీలను భాగస్వాములను చెయ్యకుండా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను కూడా ఓపెన్ కేటగిరీలో కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఎస్సీలను ఇంకా దిగజారుస్తున్నారు. కొంత మంది పెద్ద నాయకుల పేర్లు పెట్టి గ్రామసభలు నిర్వహించి ఆ తర్వాత ఏ రకమైన చర్యలు తీసుకోకుండా ఉండటం వల్ల ఫలితం ఉండదు. కాబట్టి, ఆచరణలో కూడా చిత్తశుద్ధితో ఉండాలి. నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసిన చోట పైనుంచి కింది స్థాయి వరకు సక్రమంగా

కార్యక్రమాలు జరిగే విధంగా చూడాలి. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ పట్టించుకోని అధికారులపైన చర్యలు తీసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు పట్టించుకోవడం లేదు. దాని మీద కూడా దృష్టి పెట్టి స్థాయిగా సంఘాలు చేసిన సూచనలు, సలహాలను సక్రమంగా అమలుచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బాబూరావు (పాయకరావుపేట) అధ్యక్షా, గడచిన సమావేశాలలో మన ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ ప్రవేశపెడితే దానిని అందరం ఆహ్వానించాం. ముఖ్యంగా రాజ్యాంగ నిర్మాత, పేద ప్రజల దేవుడైనటువంటి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ దళితులకు రాజ్యాంగంలో ఎన్నో రాయితీలు కల్పిస్తే అవి ఈరోజుకు కనీసం ముప్పై శాతం కూడా అమలుకాని పరిస్థితులు చూస్తున్నాం. ఎందుకంటే ఏ పని చేయాలన్నా, ఏ చట్టం అమలు చేయాలన్నా చట్టం చుట్టంతోబాటు సంకల్పబలం అనేది చాలా ముఖ్యం. సంకల్ప బలం లేని చట్టాలు ఏ రకంగా ఉపయోగపడతాయనేది మన్మో పార్టీలలో మన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒకటి. దివంగత నేత, పేద ప్రజల పెన్నిధి అయిన డా.రాజశేఖర్ రెడ్డి గారు శాచురేషన్ పాయింట్‌లో ఎన్నో ఆర్థిక, సామాజిక కార్యక్రమాలు చేపట్టి మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలో మరెవ్వరూ చెయ్యలేనన్ని సంక్షేమ పథకాలు చేపట్టారు. డాక్టర్ గారైతే ఆరోగ్యం మాత్రమే చూస్తారు కానీ డా.రాజశేఖర్‌రెడ్డి గారైతే సమాజాన్ని చదివి సమాజంలో ఉన్న పేదరిక నిర్మూలన కోసం అలాగే ఆర్థిక అసమానతలు పోగొట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. 2007లోనే నోడల్ ఏజెన్సీని స్థాపించి గౌరవ శాసనసభ్యులను, గౌరవ మంత్రులను కూడా కర్ణాటక, మహారాష్ట్రలకు అధ్యయనం కోసం పంపించి వారు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు ముందుగానే నాంది పలికిన మహానుభావుడు. మేం గడచిన సమావేశాలలోనే సబ్‌ప్లాన్‌లో ఉన్న లోపాలను చాలా క్షుణ్ణంగా వివరించాం. ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన సబ్‌ప్లాన్‌లో వారికి కావలసినన్ని నిధులు మంజూరు చెయ్యలేని పరిస్థితి ఈ ప్రభుత్వానికున్నది. సబ్‌ప్లాన్‌కు కేటాయించాల్సిన నిధులు సుమారు రూ.9,686 కోట్లు కాగా ఈ ప్రభుత్వం సుమారు రూ.3000 కోట్లు కోత విధించింది. సబ్‌ప్లాన్ ముఖ్యోద్దేశమేమిటంటే నోడల్ ఏజెన్సీని స్థాపించి అన్ని శాఖలకు సంబంధించిన నిధుల ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఎటువంటి పథకాలు చేపట్టాలో ఈ రోజుకు కూడా నోడల్ ఏజెన్సీ గురించి మాట్లాడిన సందర్భం ప్రభుత్వానికి లేదు. దళితులు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు ఈరోజున ఉన్నారనే దురుద్దేశంతో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను తీసుకొచ్చి పేదలకు అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: బాబూరావు గారూ ఒక్క నిమిషం.(గంట ఎ్పుథీట్పు గ్రుజ్ఞు ఖ్రుఝ్పు ఖ్రుథీథీడ్పుటం

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి అధ్యక్షా, ఇంతకుముందేమో గౌరవ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు మాట్లాడుతూ ఇక్కడ మంత్రులు ఎవరూ లేరన్నారు. ఇవ్వాళ శాసనమండలిలో బిజినెస్ ఉన్నదనే ఉద్దేశంతో మంత్రులు ఆ సభలో ఉన్నారు. బాబూరావు గారు మాట్లాడుతూ, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ పెట్టింది కేవలం ఓట్ల గురించి మాత్రమే తప్ప కాంగ్రెస్ పార్టీకి పేదల పట్ల చిత్తశుద్ధి లేదని మాట్లాడటం సత్యదూరమైనది. ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీల పట్ల కాంగ్రెస్ పార్టీ అంకితభావంతో పని చేస్తున్నది. గౌరవ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి గారు ఎస్సీ, ఎస్టీలు సమాజంలో అభివృద్ధి చెందాలని, దేశంలోనే ఏ రాష్ట్రమూ చెయ్యని ఒక కొత్త చట్టాన్ని మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఓటింగ్ సందర్భంలో ఏ రకంగా వ్యవహరించారన్నది ఈ శాసనసభ వేదికగా రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైంది కాబట్టి ప్రభుత్వం మంచి కార్యక్రమం చేసినప్పుడు తప్పనిసరిగా అభినందించాలని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ జి. బాబూరావు అధ్యక్షా, ఏదైనా మంచి పని పేద ప్రజలకు అమలు చేస్తున్నారంటే దానికి అందరూ సంతోషిస్తారు కానీ కేవలం రాజకీయ దుగ్ధతో ఈ ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వంగా మారింది తప్ప చేతలలో చూపించేది లేదు. సబ్‌ప్లాన్ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడైనా ఎవరికైనా ఒక ఇల్లు మంజూరు చేశారా, లేదంటే పెన్షన్ మంజూరు చేశారా అని అడుగుతున్నాను. డా.రాజశేఖర్‌రెడ్డి గారు మట్టి మాటలు చెప్పకుండా చేతలు చేసి చూపించేవారు. అందుకే పేదప్రజలు డా.రాజశేఖర్‌రెడ్డి గారిని గుండెల్లో ఒక దేవుడిగా దాచుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారు ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యారంటే అది రాజశేఖర్‌రెడ్డి గారి దయవల్లనే అయ్యారు.

మ.1.10

నేను ఒక విషయాన్ని చెబుతున్నాను. మీరు కూడా దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారి లాగ సంక్షేమ పథకాలను పేదవాడి ముంగిటకు చేరేలాగ చూడండి. తప్పని సరిగా మిమ్మల్ని పేదవాడు అభినందిస్తాడు అదే విధంగా మేం కూడా మిమ్మల్ని అభినందిస్తాం. అందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ఈ రోజున నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. ఏమిటంటే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కు సంబంధించిన కేటాయింపుల్లోనే సుమారు రూ.500.00 కోట్లు దారిమళ్లాయి. బడ్జెట్ అలాట్‌మెంట్‌లోనే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోతే, అలాట్‌మెంట్‌లోనే ప్రభుత్వానికి నిజమైన సంకల్పబలం లేకపోతే రేపొద్దున రాష్ట్రంలో ఏ రకమైన సంక్షేమ పథకాన్ని చిత్తశుద్ధితో మీరు అమలుచేస్తారనే విషయాన్ని నేను మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రూ.9,000 కోట్లతో ఎప్పుడైనా యాక్షన్ ప్లాన్‌ను ఈ రాష్ట్ర ప్రభుత్వం చూపించగల్గిందా అని అడుగుతున్నాను. సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు నోడల్ ఏజెన్సీ గురించి ఎప్పుడైనా ఏ జిల్లాలోనైనా కనీసం ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి దళితులకు గానీ, గిరిజనులకు గానీ ఇంతవరకు

చెప్పారా? ఈ విషయంపై వాస్తవం ఉంటే స్పందించాలని నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని, సంబంధిత సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, యాభై యూనిట్ల కరెంటు వినియోగం వరకు ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వమే కరెంటు చార్జీలను భరిస్తుందనే విషయాన్ని మొన్నీమధ్యే గౌరవ ముఖ్యమంత్రి గారు పత్రికల్లో స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. కానీ అందుకు భిన్నంగా ఈనాడు దళితుడికి కరెంటు బిల్లు పేరుతో సుమారు రూ.5,000 నుంచి రూ. 6,000/- ల వరకు ప్రతి నెల కరెంటు బిల్లులు రావడం జరుగుతోంది. ఆత్మహత్యలే శరణ్యమంటూ కరెంటు బిల్లుల మోతల విషయంలో దళిత ప్రజానీకం అంతా గగ్గోలు పెడుతున్నారు. పేద ప్రజానీకం కరెంటు బిల్లులను చెల్లించలేక చాలా కష్టాలు పడుతున్నారు. భారత దేశంలో ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమని చెప్పి చెబుతున్నారు. మీరు సంకల్పబలంతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మరియు సంక్షేమ పథకాలు సక్రమంగా మీరు అమలుచేయండి. అప్పుడే తప్పనిసరిగా దళితులు, హరిజన, గిరిజన, బడుగు, బలహీన మరియు ఇతర వెనుకబడిన తరగతి ప్రజానీకం మిమ్మల్ని ఆదరిస్తారు. నేను కూడా ఒక దళితుడినే. చిన్న తనంలో నేను కూడా సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌లో చదువుకున్నవాడినే. కష్ట నష్టాలు పూర్తిగా నాకు తెలుసు. కష్టపడి చదువుకొని ఉద్యోగం చేసిన వాడినే. ఎప్పుడు పేదల కోసం పాటుపడాలనే ఏకైక సంకల్ప బలంతో ముందుకుపోతున్న వ్యక్తిని. ఆ కారణంగానే దివంగత నేత నన్ను శాసనసభ్యుడిగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను నేను ఒకసారి గుర్తు చేసుకుంటున్నాను. ఈరోజు నాకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పైన మాట్లాడే అవకాశం కల్గింది. I am thankful to the Hon'ble Speaker once again.

అధ్యక్షా, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌లో అనేక లోపాలున్నాయి. ముఖ్యంగా ఎవరైనా తప్పుచేసినటువంటి అధికారిని శిక్షించేటటువంటి క్లాజ్ ఎక్కడైనా ఉందా? ఆ క్లాజ్‌ను ఈరోజు వరకు కూడా చేర్చలేదు. ఇప్పటి వరకు కూడా అధికారులు ఏ ఒక పథకాన్ని పేద ప్రజానీకం దగ్గరకు తీసుకుపోలేదనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈ మధ్యే సభలో కూడా మా పార్టీ చాలా మంచి ఉద్దేశంతో అన్ని పథకాల పైన మాట్లాడటం జరిగింది. మా దృష్టికి వచ్చిన పథకాల్లోని లోపాలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెచ్చాం. ఇప్పటికైనా సరే ప్రభుత్వ పథకాల్లోని ఆ లోపాలను సరిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కాలపరిమితిని కేవలం పది సంవత్సరాల కాలం వరకే ఉంచారు. ఏ చట్టానికి అటువంటి కాలపరిమితి నిబంధన లేదు. కానీ మీరు సబ్ ప్లాన్‌కు పది సంవత్సరాల కాల పరిమితి విధించారు. ఆ విధించిన కాలపరిమితి పది సంవత్సరాల్లో కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోతే ప్రభుత్వం మీద పేద ప్రజానీకానికి ఏ రకంగా కల్గుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. పేద ప్రజానీకం సంక్షేమం కొరకు ముఖ్యంగా దళితుల కోసం దివంగత నేత డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఆనాడు రూ.78.00 లక్షలు ప్రతి నెల పెన్షన్ నిమిత్తం ఇస్తే, అందులో సుమారు రూ. 48.00 లక్షలు పెన్షన్ రూపంలో దళితులకు చేరేది. అది కూడా స్యాచ్యురేషన్ పద్ధతిన పెన్షన్ ఇచ్చే కార్యక్రమం జరిగే ది. రాష్ట్ర

వ్యాప్తంగా సుమారు 70 లక్షల గృహాలను ప్రభుత్వం ఆనాడు నిర్మిస్తే, అందులో 45 లక్షల గృహాలను సత్వరమే నిర్మించి పేద ప్రజానీకానికి స్యాచ్యురేషన్ పాయింట్ పద్ధతిన మంజూరు చేయడం జరిగింది. అందులో మెజారిటీ వర్గాలు దళితులే లాభపడ్డారు. కనీసం గృహాలను కూడా ప్రభుత్వం సకాలంలో నిర్మించే పరిస్థితి నేడు కనబడటం లేదు. ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో నిర్మాణ వ్యయాన్ని పెంచామని మీరు చెబుతున్నారు. కానీ అది ఇంప్లిమెంట్ అయిన సందర్భం రాష్ట్రంలో ఎక్కడ కూడా కనబడలేదు. కావాలంటే నా నియోజకవర్గానికి రండి. మీరు ఇంప్లిమెంట్ చేస్తున్నట్టుగా చూపినట్లైతే, మేం తప్పనిసరిగా మిమ్మల్ని అభినందిస్తాం. మాటల్లోనే తప్ప చేతల్లో ఎక్కడా ఏ సంక్షేమ కార్యక్రమం కూడా రాష్ట్రంలో అమలుకావడం లేదనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా...........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు, మీరు మాట్లాడండి.

శ్రీ పితాని సత్యనారాయణ (సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జి.బాబురావు గారు మాట్లాడే అవాస్తవాలను సభ ముందుంచి ఒక శాసనసభ్యుడిగా మాట్లాడటం సబబు కాదు. అంకెలు లేకపోతే లేవని చెప్పండి కానీ అవాస్తవాలను మాత్రం మాట్లాడొద్దండి. వాస్తవాలు తెలియకపోతే తెలియదని చెప్పండి, తప్పకుండా వారికి కావల్సిన సమాచారాన్ని సత్వరమే అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గౌరవ సభ్యులు సాక్షి దినపత్రికలో నిత్యం వచ్చే వార్తా కథనాలను మాత్రమే సభలో చదువుతున్నారు. కానీ సాక్షి దిన పత్రికను మనమంతా కూడా ఒక అభూత కల్పన పేపరుగా అనేకసార్లు చెప్పుకుంటున్నాం. అందుచేత వాస్తవాలను సభలో చెప్పడానికి ప్రతిపక్షపార్టీగా వారికి ఎప్పుడు హక్కు ఉంటుంది. షెడ్యూల్డ్ కులానికి చెందిన ఒక దళితనాయకుడిగా నేను వారిని అభినందిస్తాను. ఆయన మా జిల్లా వాసి. అట్లాంటి ఆయన ఇవాళ విశాఖపట్టణంలో ఒక నాయకుడిగా ఎదిగారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌ను ప్రభుత్వం తీసుకువచ్చినందుకు నేను అభినందిస్తున్నాను. గౌరవ సభ్యులు అవాస్తవాలను సభ ముందుంచి, చివరకు సబ్ ప్లాన్ కావాలని ఉద్యోగ సంఘాలు, ఉద్యమాలు, మహిళా సంఘాలతో పాటు దళితులు, హరిజన, గిరిజనులు పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞాపన చేసిన కారణంగా ఆనాడు స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధి గారు గానీ, ఈనాడు శ్రీమతి సోనియా గాంధి గారు గానీ చేసిన ఆలోచన కారణంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతపరంగా చేసినటువంటి చట్టం ఆ సబ్ ప్లాన్. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు హరిజన, గిరిజన, బడుగు, బలహీన మరియు ఇతర వెనుకబడిన వర్గాల ప్రజానీకాని అండగా ఉండి ఆయా వర్గాలను అభిమానిస్తుంది. సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు కూడా చిత్తశుద్ధితో ముందుంటుంది. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌తో పాటు

అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు జరిపి, ఆయా శాఖలకు విడుదల చేసేందుకు అవసరమైన జి.వో.లను కూడా మేం తీసుకురావడం జరిగింది. నోడల్ ఏజన్సీకి, కౌన్సిల్‌కు సంబంధించిన తీర్మానాన్ని అమలుచేస్తున్నాం. అనేక సంక్షేమ కార్యక్రమాలను ఎటువంటి లోపం లేకుండా ప్రభుత్వం అమలుపరుస్తోంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చివరకు ఇండ్ల నిర్మాణం గురించి కూడా ప్రస్తావించారు. ఇండ్ల నిర్మాణం విషయంలో నిర్మించే ఇళ్లు బేస్‌మెంట్ లెవెల్‌లో ఉన్నా, లింటల్ లెవెల్‌లో ఉన్నా, ఆ ఇంటికి సంబంధించి షెడ్యూల్డ్ కులాల వారికి రూ.1.00 లక్ష, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారికి రూ.1,05,000 లు, నిర్మాణం ఏ లెవెల్‌లో ఉంటే ఆ లెవల్‌కు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమాన్ని చేస్తోంది. సబ్ ప్లాన్ ద్వారా హెచ్చు మొత్తాన్ని ఆ యా వర్గాల ప్రజానీకానికి ఇవ్వడం జరుగుతోంది. అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలుపరుస్తోంది. రాష్ట్రంలో కొత్త సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేయడంలో మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళల ముందుంటుందని మరొకసారి సభాముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ విషయాన్ని గౌరవ సభ్యులు తెలుసుకోగలరని నేను హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: గొల్ల బాబురావు గారు మీరు మాట్లాడండి.

శ్రీ గొల్ల బాబురావు: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ నేను సత్య దూరమైనటువంటి మాటలు మాట్లాడినట్టుగా చెబుతున్నారు. నేను ఈరోజున మాట్లాడినటువంటి మాటలు సత్య దూరమైనవని తెలిస్తే, నిర్ధారణ అయితే, ఏ శిక్షకైనా నేను సిద్ధంగా ఉంటాను. ఎందుకంటే ఈరోజున పేద ప్రజానీకానికి సంబంధించి యాభై యూనిట్ల కరెంటు వినియోగం వరకు ప్రభుత్వం ఆ మొత్తాన్ని చెల్లిస్తుందని చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు ఇంప్లిమెంట్ చేస్తున్న దాఖలాలు కనబడలేదు. అదే విధంగా గృహ నిర్మాణం నిమిత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం చెప్పి, జి.వో. విడుదల చేసిన మాట వాస్తవమే గానీ ఇంతవరకు ఎక్కడ కూడా జి.వో. ఇంప్లిమెంటేషన్‌లో లేదు. దయచేసి ఆ విషయాన్ని మీరు నిర్ధారణ చేసుకోండి. నిర్ధారణ చేసుకున్నాక, నిజంగా పేద ప్రజల కోసం సంకల్ప బలం ఉందో, లేదో మీరే అర్థం చేసుకోండి. అర్థం చేసుకున్నాక పేద ప్రజల సంక్షేమం కొరకు పాటుపడండి. ఆరోజున దివంగత నేత శ్రీమతి ఇందిరా గాంధి గారు పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టి అమలుపర్చిన సంక్షేమ కార్యక్రమాలు పట్ల పేద ప్రజలు మక్కువగా ఉండి, యాభై సంవత్సరాల వరకు వారికి ఋణం తీర్చుకున్నారు. ఆ తరువాత ఈనాటి వరకు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కేవలం ఓట్ల కోసం, దోచుకునేటటువంటి కార్యక్రమాలను మాత్రమే చేస్తున్నాయి. దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు అనేక సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజల కొరకు అమలు చేయడం

మూలాన ఆయనన్ను కూడా పేద ప్రజానీకం ఈనాటి వరకు గుండెల్లో దాచుకున్నారు. ఎన్నో పథకాలను గురించి మీరు మాటల్లో చెబుతూ, చేతల్లో చూపించుకోకపోయినట్లైతే ఎటువంటి ప్రయోజనం లేదు. నేను ఒక విషయాన్ని మీకు చెబుతున్నాను. మీకు నిజమైన చిత్తశుద్ధి, సంకల్ప బలం ఉన్నట్లైతే, సంక్షేమ పథకాలను అమలుచేయమని చెప్పామే తప్ప మేం వేరేరకంగా ప్రభుత్వాన్ని నిందించడం లేదు.

రెండవ అంశం ఏమిటంటే, సబ్ ప్లాన్ విషయంలో గౌరవ సభ్యులు శ్రీ ఎస్. వెంకట వీరయ్య గారు ఇందాక సభలో చెప్పడం జరిగింది. నోడల్ ఏజెన్సీని జిల్లా కలెక్టర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, జిల్లాను యూనిట్‌గా తీసుకొని చక్కగా పథకాలను తయారుచేసినట్లైతే ప్రయోజనం ఉంటుంది. ఈరోజున దళితులకు కావల్సింది ముఖ్యంగా చదువు. చదువు విషయంలో దళిత వాడల్లో మీరు ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌ను ఏర్పాటు చేయండి. దళిత విద్యార్థులు ఎవరైనా విదేశీ చదువులు చదువుకోవడానికి ముందుకువస్తే వారికి తోడ్పాటునందించండి. ఈమధ్యే దినపత్రికల్లో కథనాలు కనిపించాయి. 5,000 మంది పేద విద్యార్థులను సెలెక్ట్ చేసి విదేశీ చదువుల కోసం, ఉన్నత విద్య కోసం విదేశాలకు పంపించడం జరుగుతోందనే విషయాన్ని సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు చెప్పినట్టుగా కథనాలు వివిధ పత్రికల్లో వచ్చాయి. మంత్రి గారు స్టేట్‌మెంట్లు ఇవ్వడం వరకే పరిమితమయ్యారు. కానీ యాక్షన్ మాత్రం జీరో. ఇంతవరకు ఫలానా విద్యార్థి ఉన్నత చదువు కొరకు విదేశాలకు వెళ్తున్నాడనే విషయం ఎక్కడా వినపడలేదు. ఈ సందర్భంగా నేను ఒకే విషయాన్ని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈరోజు వరకు విదేశీ విద్య కొరకు ఎంత మంది పేద వారిని పంపించారో, ఆ వివరాలను తెలియజేయమని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఆ విషయమై గౌరవ సాంఘిక సంక్షేమ శాఖామాత్యుల వారు సభలో మాట్లాడవల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా ప్రతి దళితుడికి జీవించడానికి కావల్సింది భూమి. ముఖ్యంగా ప్రభుత్వం ఆరు దశల్లో భూ పంపిణీ చేసింది. ఆరు దశల్లో లక్షల ఎకరాల భూమిని పంపినట్టుగా ప్రభుత్వం చెప్పుకొంది కానీ ఈనాటి వరకు ఆర్డర్ కాపీలు ఏ దళితుడికి అందలేదు. కేవలం ప్రభుత్వం పేపర్లల్లో మాత్రమే లక్షల మంది దళితులకు భూ పంపిణి జరిగిందని, పట్టాలు ఇచ్చామని చూపుకుంటున్నారు. కానీ నిజంగా దళితుడికి ఇంతవరకు చేరలేదు. నిజంగా దళితుడికి ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూమి చేరిందా అని గానీ, ఎంత భూమి ఇచ్చారని గానీ, పట్టా భూమి సాగులో ఉందా అని గానీ అడిగే నాధుడే ఈనాడు కరువైనాడు. ప్రభుత్వం అమలుచేస్తోన్న ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం కూడా పేదవాడికి చేరడం లేదు. ఆ ఫలాలు అందడం లేదు. అదే విధంగా పేద విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనం మరియు ఫీజు రీఇంబర్స్‌మెంట్. ఆనాడు దివంగతనేత డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకం ఏ విధంగా ఉండేది, ఈనాడు ఆ పథకం ఏ విధంగా అమలుజరుగుతోందనే విషయాన్ని ఒకసారి ఆలోచన చేయండి. ఆనాటికి ఈనాటికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకంలో చాలా వ్యత్యాసం కనబడుతోంది.

మ.**1.20**

ఈరోజు విద్యార్థుల ఫీజు రీఇంబర్స్‌మెంట్ అమలు తీరు ఎలావుంది, దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి గారు జీవించి ఉన్న కాలంలో ఎలావుండేది. మా షర్మిలమ్మ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ తమ తమ బాధలు చెప్పుకొంటున్నారు. ప్రత్యేకించి రాజశేఖర్ రెడ్డి గారు జీవించిన కాలంలో ఫీజు రీఇంబర్స్‌మెంట్ ద్వారా చదువుకోగలిగాము, ప్రస్తుతం ఫీజు రీఇంబర్స్‌మెంట్ అందడంలేదని విద్యార్థులు గగ్గోలు పెడుతున్నారు.

ఘు.ఈఛఇఙఊఖిఇఝఝఛట : ఇఝూఝట్ఛ ఛౌఃఛిజూఢీ ,

శ్రీ జి.బాబురావు: గతంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రోగికి ఉచిత చికిత్స అందించడం తోపాటు, చికిత్సానంతరం క్షేమంగా తిరిగి ఇంటకి చేర్చే ఏర్పాట్లు చేశారు. రాజశేఖరరెడ్డి గారి హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు నేడు సక్రమంగా అమలు జరగటం లేదు. ప్రస్తుతం ఆపద్బంధు పథకం సరిగా అమలు జరగడం లేదు. జిల్లా కలెక్టర్స్ ఆపద్బంధు పథకం కింద డబ్బులే లేవు అంటున్నారు. ఒకప్రక్క మీరు ''సబ్ ప్లాన్ కింద నిధులు కేటాంఉంచుకొని సిద్ధంగా ఉన్నాము, మిమ్మలను ధనవంతులు చేస్తాము'' అని చెబుతున్నారు. ''మిమ్మల్ని విదేశీ చదువులుకు పంపిస్తాము, నిజంగా స్వర్గం అంటే ఎక్కడోలేదు ఇక్కడే ఉందనీ, మేమే చూపిస్తామని'' చెబుతున్నారు. నేను కాదనను, ఐ రీజీజూజూ ౖఇఇట్ఛఛిజ్ఞ్ఛ ౖఛీ ఐ ట్ఛఝజూజూడ ర్ఛజూఛౌర్ఝ్ఛ టఊఛిజి ౖ ఛీఢ్ఝరుఝజీఛి ట్ట్ఛఃఃఇ కానీ ఆచరణలో మాత్రమే ఎక్కడా కనిపించడం లేదు. ఈరోజు ఆవేదనతో మాట్లాడే అవకాశం మీరు నాకు కల్పించారు.

నిన్న మమ్మల్ని సభనుండి బహిష్కరించి బంగారుతల్లి పథకాన్ని ఆమోదింప జేశారు. ఇటీవల తెనాలిలో దళిత మహిళను కొంతమంది యువకులు రోడ్‌మీదే చంపేశారు. ఆ విషయంపై జిల్లా కలెక్టర్‌గానీ, మంత్రిగానీ, ప్రభుత్వంగానీ స్పందించిందా? అని అడుగుతున్నాను. ఉపకారవేతనాలు అందక విద్యార్థులు ఎన్ని కష్టాలుపడుతున్నారో కళ్లారా చూశాను.

(ఈ దశలో ప్రభుత్వ చీఫ్‌విప్ శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి అభ్యంతరం వ్యక్తంచేశారు)

మాకు కనీసం చెప్పేటువంటి అవకాశం ఇవ్వండి, ఈ సభలో మాట్లాడే అవకాశం ఇవ్వండి.

ఘు.ఈఛఇఙఊఖిఇఝఝఛట : ఇఝూఝట్ఛ ఛౌఃఛిజూఢీ

శ్రీ జి.బాబురావు: నేను పేదప్రజల ప్రతినిధిని, పేద ప్రజల గురించి మాట్లాడుతున్నాను. మన ప్రభుత్వానికి ఈరోజున కావల్సింది మాటలు కాదు, చేతల్లో చూపించండి. పేద వారి అభిమానం చూరగొనండి పేద వారి ఆర్థిక, సాంఘిక, సామాజిక, విద్య మరియు వ్యవసాయపరంగా అభివృద్ధి చేసే పథకాలను రూపొందించండి. పేదవారి కోసం ఏ పనిచేసినా మేము సంతోషిస్తాము, తప్పనిసరిగా అభినందిస్తాము. కానీ ఈరోజున నేను చెప్పినటువంటి విషయాలు సత్యదూరం అనిపిస్తే, గౌరవ సభాపతి ఏ శిక్షవిధించినా అందుకు నేను సిద్ధంగా ఉన్నానని మీద్వారా విన్నవించుకుంటున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సాంఘిక సంక్షేమ శాఖా మంత్రులు గారు.

శ్రీ పి.సత్యనారాయణ: అధ్యక్షా, ఈ సంవత్సరం దాదాపు రూ.8565 కోట్లు ఉపప్రణాళికకు కేటాయించడం జరిగింది. మా శాఖకు సంబంధించి 26 విభాగాలకు జరిగిన నిధుల కేటాయింపుల వివరాల జిఓలను చదివి వినిపిస్తాను. ఎందుకంటే గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఆచరణలో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు అంటున్నారు. ఇంత అసత్యంగా మాట్లాడ కూడదు. మహానేత రాజశేఖర్‌రెడ్డిగారు జీవించి ఉన్న కాలంలో ఇందిరమ్మ గ్రామాలని, రాజీవ్ గృహకల్ప అని, రాజీవ్ పల్లెబాట అని, రాజీవ్ ఆరోగ్యశ్రీ అని వివిధ సంక్షేమ పథకాలు తీసుకువచ్చారు. ఆయన మరణించేంత వరకు కాంగ్రేస్ వాదిగా ఉన్నారు. సిద్దాంత పరంగా మరణించే రోజు కూడా మూడు రంగుల కాంగ్రెస్ జెండాతో మరణించారు. ఆయన బొమ్మ పెట్టుకొని ఆ మూడు రంగుల జెండా, ఆ పార్టీ వారు (వైఎస్.ఆర్.సి.పి) పెట్టుకుంటామంటున్నారు, ఆ పథకాలు వారి ఎజెండాలో పెట్టుకుంటామంటున్నారు. సభ్యులు నిరాశ, నిస్పృహలతో ఏవైతే పథకాలు అమలు జరగటంలేదని చెబుతున్నారో, అందుకు ఉదాహరణగా మా శాఖకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మీద్వారా తెలియపరుస్తాను.

ఈ రోజు రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలకు సంబంధించి రెసిడెన్సియల్ స్కూల్ భవనాల నిర్మాణానికి కానీ, మౌలిక సదుపాయాల కల్పనకు గానీ రూ.1739 కోట్లతో పలు ఉత్తర్వులు ఇప్పటికే జారీచేసి ఉన్నాము. అందులో జిఓ నెంబరు. 29 తేది 01.06.2013, ద్వారా రూ.220 కోట్లుతో సబ్‌ప్లాన్ క్రింద, నోడల్ ఏజన్సీల ద్వారా వంద హాస్టల్స్‌కు వసతులు కల్పించే విధంగాను, జిఓ నెం.33 తేదీ 03.06.2013 ద్వారా హాస్టల్ భవనాల మరమ్మత్తులకు కొరకు నిధులు కేటాయించడం జరిగింది. జిఓ నెం.34 ద్వారా 66 నూతన ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు సుమారు రూ. 198 కోట్లు కేటాయించడం జరిగింది. ఇవన్నీ కేవలం చెప్పడమే కాదు. వాస్తవాలను ఆన్‌లైన్‌లో వెరిఫై చేసుకోవాలని కూడా గౌరవ సభ్యులకు మీద్వారా సూచిస్తున్నాను. వారికి తెలియకపోతే తెలియదని చెప్పమండి, అంతేకానీ వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేయవద్దని కూడా మీద్వారా కోరుతున్నాను.

ఏ శాసనసభ నియోజక వర్గంలో ఐతే షెడ్యూల్డు కులాల విద్యార్థులకు సంబంధించిన రెసిడెన్షియల్ స్కూల్స్ లేవో అక్కడ స్కూల్స్ ఏర్పాటయ్యే విధంగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. వాస్తవాలను గుర్తించాలి. కానీ సత్యాలను వారి పార్టీకోసం అసత్యాలు ఈ సభలో మాట్లాడుకోడానికి, ఉపయోగించుకోరాదు. ప్రభుత్వం పనిచేస్తున్న తీరును చూసి గౌరవ సభ్యులను అభినందించమండి. రాజశేఖరరెడ్డిగారు జీవించి ఉన్న కాలంలో రూ.880 కోట్లుతో ప్రారంభమైన ఈ శాఖ కేటాయింపులు ప్రస్తుతం 2013-14 సంవత్సరంలో వివిధ సంక్షేమ పథకాల పేరుతో రూ.5200 కోట్లుకు పెంచడమైనది. రాజశేఖరరెడ్డి గారు మరణించినప్పటికీ ఆయన కాంగ్రెస్‌వాది, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి అన్నీ కులాల వారు ఉన్నత చదువులు చదువుకునేందుకు దీర్ఘకాలిక ఆలోచనతో ఆయా కులాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలియపరుస్తున్నాను. అంతేకానీ అబద్దాలు చెప్పడానికి శాసనసభను వేదికగా ఉపయోగించుకోరాదని గౌరవ సభ్యులను మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రాజేందర్ గారు.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, 'జై తెలంగాణ' తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం ప్రవేశ పెట్టేంతవరకు ఈ సభలో పాల్గొనవద్దనేదే మా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయం. కానీ అతి

ముఖ్యమైన సమస్య కాబట్టి ఎస్సీ, ఎస్టీ,సబ్‌ప్లాన్ అమలు చేయడం కోసం చట్టం తీసుకువస్తున్నప్పుడు కూడా మా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని ప్రక్కకు పెట్టి, ఇది అణగారిన వర్గాలకు సంబంధించిన ఆకలి, దుఃఖానికి సంబంధించిన సమస్య కాబట్టి తెలంగాణ రాష్ట్ర సమితి తప్పకుండా చర్చలో పాల్గొనాలని ఆరోజు ప్రభుత్వానికి సహకరిస్తూ సభలో పాల్గొన్నాము. ఈరోజు సంక్షేమ కార్యక్రమాలపై చర్చ జరుగుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సమితి బాధ్యతగా ఆయా వర్గాల ప్రజల సంక్షేమం కోసం మా వంతు బాధ్యతగా కొన్ని సూచనలు చేయాలని భావించి ఈ చర్చలో పాల్గొంటున్నాము. అధ్యక్షా ఈ దేశాన్ని, రాష్ట్రంలో కానీ దేశంలో కానీ 50 సంవత్సరాలకు పైబడి పరిపాలించింది మీ ప్రభుత్వమే. మేము బాధపడుతున్న అంశమేమంటే, 66 సంవత్సరాల తరువాత సబ్‌ప్లాన్ చట్టం తెస్తూన్నాము, ఈ వర్గాల ఉన్నతి కోసం పాటుపడుతున్నామని ఏవైతే చెబుతున్నారో దానికంటే ముందు మీరొక్క మాట నిజాయితీగా అంగీకరిస్తే సంతోషపడేవాళ్లం.

స్వాతంత్ర్యం వచ్చిన నాడు ఆ స్వాతంత్ర్యపు ఫలాలు గొప్పగా అందరికీ సమానంగా అందాలనిచెప్పిన ఆ మహనీయులు అంబేద్కర్ గారి మాటలు ఏవైతే రాజ్యాంగంలో వ్రాసుకున్నామో, వారి మాటల్లో చెప్పాలంటే [illegible] ఆ వ్రాసుకున్న రాజ్యాంగం సాక్షిగా ఈ చట్టసభల సాక్షిగా, ఆ వర్గాల ప్రయోజనాలు నెరవేరలేదు. కాబట్టి ఇట్లాంటి సబ్‌ప్లాన్‌లు అవసరం అవుతున్నాయనే విషయాన్ని మీరు అంగీకరిస్తే సంతోషపడేవాళ్లం. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే మీ పరిపాలనలో లోపాలున్నట్లు రాజ్యాంగంలో వ్రాసుకున్నదానికి చేతలకు పొంతన లేనట్లుగా మీరు ఒప్పుకుంటే సంతోషపడేవాళ్లమే. అయినా ఇవన్నీ జరగవలసిన అవసరం ఉంది కాబట్టి, అమలుచేయవల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికైనా పేదరికంతో, ఆకలితో, దారిద్ర్యంతో బాధపడుతున్న వర్గాల వారికి న్యాయం చేయడం కోసం పేదరికం, ఆకలి, దారిద్ర్యం నుండి ఆయా వర్గాలను దూరం చేయవల్సిన బాధ్యత అన్నీ పార్టీలపై ఉంది. కాబట్టి, నిజాయితీగా ఈ సబ్‌ప్లాన్ అమలు చేయాలని, తద్వారా అణగారిన వర్గాల ప్రజలకి ఈ శాసనసభ అండ కల్గిస్తున్నదన్న భావనతోనే నేను మీద్వారా కొన్ని సూచనలు చేస్తున్నాను.

మ.1.30

అధ్యక్షా, గతంలో కూడా ఉప ప్రణాళిక ఉండేది, కేంద్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన వారికి కేటాయించిన బడ్జెట్ వారి సంక్షేమానికి ఖర్చు చేయాలనే చట్టం ఉండేది. కానీ అది అక్కడ కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. మీరు ఎస్.సి, ఎస్.టిల కోసం కేటాయించిన రూ.15,000 కోట్లు నిజాయితీగా పూర్తి స్థాయిలో ఆ వర్గాలకే ఖర్చుపెడుతున్నారా, లేదా, అనేదానికి మీ ప్రభుత్వం ఇప్పుడు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని నేను కోరుతున్నాను. హుస్సేన్ సాగర్ శుభ్రత కోసమో, రింగ్ రోడ్ల కోసమో, కట్టే పెద్ద పెద్ద ప్రాజెక్టుల కోసమో వినియోగిస్తారా? లేదా ఆ నిధులను ఆ వర్గాల ప్రజల కోసమే, వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడి ముందుకు పోయే విధంగా గొప్ప కార్యక్రమాలు కోసమే ఖర్చు చేస్తారా అనే విషయమై ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరముందని నేను మీ ద్వారా కోరుతున్నాను. మీరు 'మాది కాంగ్రెస్ పార్టీ' అని గొప్పలు చేపుతున్నారు, నిజమే మీది కాంగ్రెస్ పార్టీనే. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మీరే అని చెప్పుకుంటారు, దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరు, ఇందిరా గాంధీపేరు

చెప్పుకుంటారు, ఒక్క మాటలో చెప్పాలంటే, ఇప్పటికి కూడా ఆ నాటినుంచి ఈ నాటి వరకు ఈ దేశంలోని దళిత వర్గాలు మాకే ఓట్లు వేస్తారు, మమ్మల్నే విశ్వసిస్తారు, మాకే అండగా ఉంటారని చెపుతున్నారు.

ఇవాళ నేను ఒకటే మాట అడుగుతున్నాను... అంత విశ్వాసంతో వారు మిమ్మల్ని నమ్ముకుంటే, వారికి మీరు ఏమి న్యాయం చేశారు, ఏమి ఒరగబెట్టారు? ఈ దేశంలోని దళితులను కోటీశ్వరులుగా, పెద్ద పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దుతామని మీరు అనేక మార్లు ఇదే చట్ట సభలో చెప్పిన మాటలను నేనూ అనేక మార్లు విన్నాను. ఈ దేశంలో పెద్ద పెద్ద పరిశ్రమలు ఉన్నాయి, ప్రస్తుతం దేశాన్ని శాసిస్తున్నటువంటి ఇనుము, ఉక్కు కర్మాగారాలు, ఐటీ కంపెనీలు, సిమెంటు ఫ్యాక్టరీలు ఒక్క దళితునికైనా ఉన్నాయా అని అడుగుతున్నాను. ఈ దేశంలో ఉన్న బ్యాంకులకు ఒక్క దళితుడైనా చైర్మన్‌గా ఉన్నాడా అనే విషయం వారి గుండెలమీద చేయి వేసుకొని చెప్పమనండి.

ఆనాడు శ్రీమతి ఇందిరా గాంధీగారు ఇవన్నీ చూసిన తరువాత వారు గొప్ప గొప్ప చట్టాలు తెచ్చారు, రాజ భరణాలు రద్దు చేసి, దున్నే వాడిదే భూమి కావాలని, ల్యాండ్ సీలింగ్ చట్టం తెచ్చిన ఘనత ఇందిరా గాంధీ గారిదే, మీ ప్రభుత్వానిదే కావచ్చు, కానీ ఇది ఎక్కడైనా అమలు జరుగుతున్నదా? ప్రస్తుతం భద్రాచలం ప్రాంతంలో మీరు పరిశీలించండి, అక్కడ ల్యాండ్ సీలింగ్ చట్టం అమలులో ఉన్నా, లక్షల ఎకరాలు గిరిజనులకు పంచిన తరువాత కూడా గిరిజన భూములు గిరిజనేతరులు కలిగి ఉండడం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ల్యాండ్ సీలింగ్ చట్టం వచ్చిన తరువాత రాజ భరణాలు రద్దు అయిన తరువాత, మీరు లక్షల ఎకరాల భూములు పంచిన తరువాత, ఎన్ని లక్షల ఎకరాల భూములు అణగారిన వర్గాల చేతిలో ఉన్నాయో మీరు చెప్పగలరా? మీరు చెప్పే లెక్కలు నిజమే అయితే, చేసిన చట్టాలు సక్రమంగా అమలైతే, ఇవాళ మళ్లీ కోనేరు రంగారావు కమిటీ ఎందుకు? ఇప్పటికీ 7వ విడత, 8వ విడత, 9వ విడత భూములు పంచే కార్యక్రమం ఎందుకు వస్తుందో ఒకసారి మీ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఎదురుదాడి చేయడం కాదు, ప్రభుత్వానికి కావల్సింది చిత్తశుద్ధి, నిజాయితీ. చట్టాలు చేయడం ఎంత ముఖ్యమో, వాటిని సక్రమంగా అమలు చేసే బాధ్యతను ప్రభుత్వం కలిగి ఉండడం కూడా అంతే ముఖ్యమని ఈ సభలో తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

నేను మొట్టమొదటగా 2004లో శాసన సభ్యుడిగా ఎన్నికైన తరువాత ఒక గొప్ప అరుదైన అవకాశం వచ్చింది, మాజీ రాష్ట్రపతి గారైన అబ్దుల్ కలాం గారు మన శాసన సభకు వచ్చారు, వారు మీరేదైనా చెప్పండని చెపితే, ఏదో చేయాలనే ఆరాటంలో మేము ఒక చీటి వ్రాసి వారికి పంపాము, ఈ దేశాన్ని పట్టి పీడిస్తున్న పేదరికం, కులతత్వం, మత తత్వం, ఆశ్రిత పక్షపాతం, లంచగొండి తనం ఎట్లా పోవాలి, అంతేగాక అంబేద్కర్ గారు కోరిన సమానత్వం, గాంధీ గారు కలలుగన్న గ్రామ స్వరాజ్యం, ఎట్లా రావాలి అని. ఆ ప్రశ్నకు వారు సమాజాన్ని బాగు చేసే బాధ్యత ఇద్దరు మీద మాత్రమే ఉందని, అందులో

ఒకరు ఎలిమెంటరీ టీచర్, మరొకరు తల్లిదండ్రులని ఒకే ఒక్క సమాధానంలో జవాబు చెప్పారు. టీచర్లకు స్వార్థం ఉండదు, అంటే ఈ దేశానికి మొట్టమొదటగా ఇవ్వాల్సింది విద్య మాత్రమే అని అంబేద్కర్‌గారు, గాంధీ గారు, చివరకు అబ్దుల్ కలాంగారు కూడా అదే మాట చెప్పారు.

ఈ రోజు నేడు ప్రభుత్వాన్ని అడుగుతున్నాను, నిధులు మొట్టమొదటగా ఖర్చుచేయాల్సింది ఎవరికంటే.. నీళ్ల చారు త్రాగుతున్న అణగారిన వర్గాల కోసం, ముక్కిపోయిన బియ్యంతో, ఉడికీ ఉడకని అన్నం తింటున్న అణగారిన వర్గాలవారి పిల్లలకోసం. ఇప్పటికి కూడా సోషల్‌వెల్ఫేర్ హాస్టళ్లలో ఒక రూములో ముగ్గురు ఉండవల్సిన జాగాలో ఇరవైమంది కుక్కబడి ఘోషిస్తున్న వారికోసం ఖర్చుపెట్టాలి. అణగారిన వర్గాల పిల్లలకు చదువులు అందిస్తున్నామనే పేరుతో కేవలం ఎస్‌ఎస్‌సీ వరకు వారిని తీసుకువస్తున్నారేమో కానీ అంతకు మించి గొప్పగా పైకి తీసుకువచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ఆ విధంగా చదువుకున్న ఆయా వర్గాల పిల్లలకు విద్యానంతరం కావల్సిన ఉద్యోగాలు లభించడం లేదు. ప్రస్తుతం 95 శాతం ఉద్యోగాలన్నీ కూడా ప్రైవేట్ సెక్టారులో ఉన్నాయే తప్ప, వారికి ప్రభుత్వ ఉద్యోగాలు దొరకటం లేదు. అణగారిన వర్గాల నిరుద్యోగ పిల్లలు ఉపాధి కొరకు ప్రైవేట్ సెక్టార్లకు దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తుదారుని బయేడేటాలోని యల్లయ్య, మల్లయ్య, కొమరన్న అనే మాపేర్లను చూసి వారి దరఖాస్తులు పక్కకు ఉంచుతున్న సంఘటనలు ఉన్నాయి.

మీకు తెలుసు, నెహ్రూ కాలంలో, ఇందిరా గాంధీ కాలంలో, పబ్లిక్ సెక్టార్స్‌లో పరిశ్రమలు ఉండాలని, పరిశ్రమలు ఉండటమేకాదు అందులో పబ్లిక్‌కు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆనాడు కలలు కన్నారు, తదనుగుణంగా కొన్ని వందల, వేల ప్రభుత్వ రంగ పరిశ్రమలు నెలకొన్నాయి. కానీ ప్రస్తుతం లిబరలైజేషన్, గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్ పేరిట కొన్ని వందల, వేల ప్రైవేట్ సెక్టార్లు నెలకొని ఉన్నాయంటే మనం ఏ దిశవైపు పయనిస్తున్నామో గుర్తుచేసుకోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే మొత్తం ప్రజా సంక్షేమాన్ని, ప్రజలను, ప్రజావ్యవస్థను ప్రక్కకుపెట్టి మొత్తం ప్రైవేట్‌పరమైన వ్యవస్థ కొనసాగుతుంటే, ఆ ప్రైవేట్ సంస్థల్లో, ఐటీ సంస్థల్లో సిమెంట్ కంపెనీల్లో, ఐరన్ కంపెనీలల్లో దళిత వర్గాల పిల్లలకు ఉపాధి దొరికే అవకాశం లేదు. అందుకని ఏన్నాడైనా ఇప్పుడున్న పరిస్థితుల్లో కూడా ఆ అణగారిన వర్గాల నుండి చదువుకున్న పిల్లల కోసం వారు గొప్పగా బ్రతకాలని ఆశిస్తే, ప్రైవేట్ సంస్థల్లో కూడా వాళ్లకు రిజర్వేషన్స్ కల్పించాలనే ఆలోచన ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేసి ఒక చట్టం చేయకపోవడం, దాన్ని అమలు చేయకపోవడం నిజంగా ఇది సిగ్గు పడుతున్న సందర్భం.

ఇదే సభలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలని చెప్పిన మాట ఇప్పటికీ గుర్తుంది. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పథకం క్రింద ఏమిచేస్తామని చెప్పారు? 'దలితవాడలలో సిమెంట్‌రోడ్లు, డ్రైన్‌లు, త్రాగునీటి సౌకర్యం, ప్రతి గ్రామానికి డాంబర్ రోడ్లు, ఆసుపత్రి భవనాలు, విద్యాభవనాలు నిర్మిస్తామని, ఒక్కమాటలో చెప్పాలంటే నేను ఈ రాష్ట్రంలో గుడిసెలు లేని గ్రామాలు చూడాలి, అది నా స్వప్నం' అని చెప్పారు. అంతేకాదు, ఒకనాడు ఇళ్లంటూ ఇస్తే అది వెయ్యో, 1500 వందలో ఎంఎల్‌ఏ కోటా కింద, ఎంపికోటా కింద లేదా మంత్రులకోటా కింద ఇచ్చేవారు, ఆ దుస్థితి మా ప్రజలకు రాకుండా, ఎవరు దరఖాస్తు చేసుకున్నా, ప్రభుత్వాన్ని అప్రోచ్ అయినా కూడా ఇల్లుకట్టుకునే భాగ్యం కల్పిస్తామని చెప్పింది నేను కాదు, ఇప్పటిదాకా ఇతరులు పోటీపడి చెప్పిన ఆ రాజశేఖరరెడ్డిగారి హయాంలోనే, ఇదే చట్ట సభలో చెప్పారు. ఈరోజుకి ఐదు సంవత్సరాలు గడచినప్పటికీ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుడెసెలు లేని గ్రామాలను నిర్మించడంలో ఎందుకు వైఫల్యం చెందారని, అది వాస్తవం కాదా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ప్రభుత్వానికి నిజాయితీ లేదు, పథకాలు అమలుచేసే ఉద్దేశ్యం లేదు, కేవలం పవర్ ఓరియంటేషన్ కోసం తప్ప, ఓట్లు కోసం తప్ప, నిజమైన సంక్షేమం కోసం ఉండే పీపుల్ ఓరియంటెడ్ ప్రభుత్వం కాదడానికి సజీవ సాక్ష్యమే మళ్లీ ఈ రోజు ఈ తీర్మానం.

హౌసింగ్ మంత్రిగారు, 2011-12, 2000 ఇళ్లు మంజూరు చేస్తే అందులో 1000 ఇళ్లు ఇన్‌చార్జి మంత్రిగారి కోటా కింద, 1000 ఇళ్లు ఎంఎల్ఏ గారి కోటా కింద, 2012-13 సంవత్సరంలో 2000 ఇళ్లు ఇస్తే, అందులో1000 ఇళ్లు మంత్రిగారి కోటా క్రింద, 1000 ఇళ్లు ఎంఎల్ఏ కోటా కింద ఇస్తున్నామని చెబుతున్నారు. మీరు ఎన్ని చెప్పినప్పటికీ కూడా మీ మాటల్లో నిజాయితీ కనిపించడం లేదు, అందుకు సజీవ సాక్ష్యమే ఎంఎల్ఏ కోటా, ఎంపి కోటాలు కనిపిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి. లబ్ధిదారుడు బేస్‌మెంట్ వరకు నిర్మించుకుంటే, లింటల్ లెవల్ నిర్మించుకుంటే ఇల్లు ఇస్తామని వారు అంటున్నారు, ఇవన్నీ సత్యదూరం. మీ గుండెలమీద చెయ్యి వేసుకొని చెప్పండి.. మీ వర్గ ప్రజల ప్రయోజనంకోసం ఆత్మవంచన చేసుకొని మాట్లాడవద్దని మీకు సూచిస్తున్నాను. గుడిసెల్లేని గ్రామాలుగా ఈ రాష్ట్రాన్ని ఉంచడమే మీ ధ్యేయమైతే ఎంఎల్ఏ, ఎంపి, మంత్రుల కోటాతో సంబంధం లేకుండా ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక క్రింద ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ఇచ్చిన నిధుల ద్వారా ఇల్లు కట్టుకునే ప్రతి పేదవారికి ఇల్లు కల్పించే దమ్ము, ధైర్యం మీ ప్రభుత్వానికి ఉందా అని నేను మీద్వారా ప్రశ్నిస్తున్నాను.

మ.1.40

ఇవాళ ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ అమలులోకి వచ్చింది. ఎస్.సి., ఎస్.టి. గృహ నిర్మాణానికి ఇచ్చే మొత్తాన్ని రూ.1,05,000 కి పెంచుతూ జీ.ఒ. ఇచ్చారు, రాష్ట్రంలో గుడిసెలు లేని గ్రామాల నిర్మాణమే మీ ప్రభుత్వ ధ్యేయమైతే ఇవాళ ఎం.పి.ల కోటా, ఎం.ఎల్.ఎ.ల కోటా, మంత్రుల కోటాతో సంబంధం లేకుండా కట్టుకునే ప్రతీ ఒక్కరికి ఇల్లు ఇస్తామని ప్రకటించే దమ్ము, ధైర్యం మీ ప్రభుత్వానికి ఉందా అని నేను అడుగుతున్నాను. పెన్షన్‌లు ఆనాడు రూ.75 లు ఉండేది ఇప్పుడు రూ.200 లు ఇస్తున్నారు. రూ.75 లుకు వచ్చే సరుకులు రూ.200 లకు వస్తున్నాయా? డబ్బు సరిపోకపోవటం మూలాన మనం కూడా కమిటీలు వేసి జీతాలను పెంచుకున్నాం. ఆ వర్గాల ప్రజలకు పెన్షన్‌లు ఇవ్వాల్సిన బాధ్యత మన పైన లేదా? ఇక్కడున్న ఎం.ఎల్.ఏ. లను అడుగుతున్నాను రెండు సంవత్సరాలనుంచి ఒక్క పెన్షనైనా ఇచ్చే దమ్ము వుందా? అసలు మీరు కంప్యూటర్లు ఓపెన్ చేస్తున్నారా? ప్రతీ వారం కలెక్టరేట్లలో ఎన్ని లక్షల దరఖాస్తులు వస్తున్నాయో, గ్రామాల్లో ఎన్ని లక్షల దరఖాస్తులు వస్తున్నాయో, మీ కంప్యూటర్లు లాక్ చేసుకుని, ఒక్క రూపాయి పెంచనీయకుండా ఇస్తాము, ఇస్తాము అని చెబుతున్నారు. ఎప్పుడు ఇస్తారు? మళ్లీ ఎప్పుడో ఎన్నికలొస్తే ఎన్నికల కోసం ఇచ్చే దౌర్భాగ్య పరిస్థితి తప్ప, నిజంగా మీకు నిజాయితీ లేదు. ఈరోజు ఒకటే డిమాండ్ చేస్తున్నాను. పెన్షన్‌ల కోసం ఎన్ని దరఖాస్తులొచ్చాయో, అర్హులైన ప్రతీ ఒక్కరికి తక్షణమే పెన్షన్‌ను మంజూరు చేయమని కోరుతున్నాను. రెండవ డిమాండ్ ఏమంటే వికలాంగులకు ఇచ్చే రూ.500 ల పెన్షన్‌ను ఇప్పుడు రూ.1500 లు ఇవ్వాలి. మూడవ డిమాండ్ అర్హులైన ప్రతీ వాళ్లకు విడోస్ కావచ్చు, పేద వారు కావచ్చు, 60 సంవత్సరాలు నిండిన వారు కావచ్చు, వికలాంగులు కావచ్చు వీరందిరికి కూడా

కనీస పెన్షన్ రూ.1000 కి తగ్గకుండా ఇవ్వాలని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. నాల్గవ విషయం ఏమంటే, ఒకనాడు ఇదే సభలో వెల్ఫేర్ యాక్టివిటీస్ గురించి మాట్లాడినపుడు అయ్యా మీరు సంక్షేమం అనగానే 99 శాతం రేషన్ కార్డులు ఇవ్వడం కాదు సుమా, ఇవాళ మీ అభివృద్ధికి సూచిక రేషన్ కార్డ్ కాదు, మీ అభివృద్ధికి సూచిక ఆరోగ్య శ్రీ కార్డ్ కాదు. మీ అభివృద్ధికి సూచిక సంక్షేమాలు కాదు. నిజమైన అభివృద్ధి అంటే వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి బతకటానికి గొప్ప వ్యవస్థను అందజేసే ఆలోచన కావాలి. ఎస్.సి., ఎస్.టి సబ్ ప్లాన్‌లో ఇచ్చే నిధులను ఈ దిశగా ఖర్చు పెట్టే ప్రయత్నం చేయండి. నిజాయితీ ఉంటే ఇవాళ భూమి అనేది ఏ కులమైనా కావచ్చు, ఏ మతమైనా కావచ్చు, ఇంత అర్బనైజేషన్ జరిగినా కూడా, గ్రామీణ ప్రాంతాల్లో నూటికి డెబ్బై పై చిలుకు జనాభా ఉంది. మీరు ఆ ల్యాండ్‌ను సోషల్ స్టేటస్ సింబల్‌గా భావిస్తున్నారు. ప్రభుత్వ పరంగా ఇచ్చే భూములు లేవు. వారు ఇప్పటికీ కూడా దినసరి కూలీలుగానే వున్నారు. ఈనాడు ఉపాధి హామీ కూలీలుగా మారిపోయారు. ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి లకు రెండు ఎకరాల భూమిని కొని ఇచ్చేట్టుగా ఒక స్కీమ్‌ను మీ ద్వారా అమలుచేసే ప్రయత్నం చేస్తే నిజంగా వాళ్ల కాళ్ల మీద వాళ్లు బతికే అవకాశముంటుంది. ఇవాళ బాధ అనిపించే అంశం మా దృష్టికి వచ్చింది. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఎస్.సి, ఎస్.టి. పిల్లలు చదువుకొనే సాంప్రదాయముండేది. ఈ మధ్య కాలంలో, మీ శాఖకు చెందిన ఒక ప్రభుత్వాధికారి పేరును చెప్పను కానీ అతడు మీకెందుకయ్యా ఇంత పెద్ద స్కూలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌కి వెళ్లమని చెప్పారు. మీరు పొమ్మనలేక పొగ పెడుతున్నారు. ఒక వైపు యూనిఫాం తీసుకొచ్చి, ఒక వైపు చట్టాన్ని తీసుకొచ్చి, అందర్నీ సమానంగా చూస్తామని చెప్పారు. ఈనాడు డిస్పారిటీస్ పెరుగుతున్నాయి. ఎస్.సి. ల కోసం సోషల్ వెల్ఫేర్ స్కూలు, ఎస్.టి. ల కోసం ప్రభుత్వ స్కూలు, ఉన్న వారి పిల్లలకి మాత్రం పెద్ద స్కూలు అనే భావన వచ్చింది. ఒక్క మాటలో చెప్పాలంటే నిట్ట నిలువునా ఈ సమాజం చీలిపోయింది. ఉన్న వాళ్ల స్కూళ్లు వేరు, ఉన్న వాళ్ల హాస్టళ్లు వేరు, ఉన్న వాళ్ల కాలనీలు వేరు, ఉన్న వాళ్ల ఇళ్లు వేరుగా వున్నాయి అధ్యక్షా. సోషల్ రెసిడెన్సియల్ స్కూల్స్ పెట్టినా, బి.సి. వెల్ఫేర్ స్కూల్స్ పెట్టినా, బాలుర స్కూల్స్ పెట్టినా, కె.జి.బి.వి. స్కూల్స్ పెట్టినా గానీ నేను కోరేదేమంటే వాళ్లకు పూర్తి స్థాయిలో ఉన్న వారి పిల్లలు ఏ స్కూళ్లో చదవుతున్నారో, ఉన్న వారి పిల్లలు ఏం తింటున్నారో, ఉన్న వారి పిల్లలు ఏ విధంగా ఎంజాయ్ చేస్తున్నారో అదే పద్ధతిలో ఎస్.సి.ల పిల్లలు, ఎస్.టి.ల పిల్లలు, బి.సి.ల పిల్లలు కూడా చదివేందుకు స్కూల్స్ గానీ, వాళ్లకి అకామడేషన్ గానీ, తినటానికి కావలసిన మంచి ఆహారాన్ని అందించాలని మనవి చేస్తున్నాను. ఒకనాడు ఉస్మానియా విశ్వ విద్యాలయం, కాకతీయ విశ్వ విద్యాలయాలలో గొప్పగా అన్ని వర్గాల వారు చదువుకోవడానికి అవకాశం ఉండేది. కానీ ఈనాడు డీమ్డ్ విశ్వ విద్యాలయాలు పెట్టిన తర్వాత ఎవరు వస్తారు? ఉస్మానియా విశ్వ విద్యాలయంలో చదువుకొనే పిల్లల్లో 95 శాతం మంది అణగారిన వర్గానికి సంబంధించిన వారు మాత్రమే ఉన్నారు. వాళ్లకి మీరిచ్చే స్కాలర్‌షిప్ ఎంతో తెలుసా అధ్యక్షా. ఆరోజే చెప్పాను అయ్యా ఆ ప్రభుత్వం ఎంతో ఇచ్చింది, ఈ ప్రభుత్వం ఎంతో ఇస్తుంది, మీ లెక్కల గారడి కాదు సుమా, తెలంగాణ రాష్ట్ర సమితి పక్షాన ఆరోజే చెప్పాము. పూర్తి స్థాయిలో మెస్ చార్జీలు మీరే ఇవ్వండి. మాకు ఆ రోజుల్లో విద్యార్థులకు ఇంటి మీద భారం

పడకుండా పేద వారి కోసం నెలకు రూ.25 లు పాకెట్ మనీ ఇచ్చేవారు. 1979 లో, 1982 లో రూ.25 లు పాకెట్ మనీ ఇస్తే ఆ రూ. 25 లు విలువ ఇప్పుడు ఎంతనో అంతే మొత్తం ఆ విద్యార్థులకిచ్చేటువంటి సాంప్రదాయం గానీ, సంస్కారం గానీ ఈ ప్రభుత్వానికి ఉందా? ఇవాళ పూర్తి స్థాయిలో విశ్వ విద్యాలయ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేస్తోంది. అలాగే విశ్వ విద్యాలయ విద్యార్థులకు పాకెట్ మనీని రూ.250 లు నుంచి రూ.300 లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేస్తోంది. మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని అతి ముఖ్యంగా డిమాండ్ చేసేదేమంటే పూర్తి స్థాయిలో ఒక వేళ భూములను ఇచ్చే ఆస్కారం లేకపోతే, వాళ్లందరికీ వేరే ప్రత్యామ్నాయంగా భూమి ఇచ్చే స్కీమ్‌ని పెట్టాలని తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేస్తోంది. ఇవాళ దళిత కాలనీల్లో ఎస్.సి. ల కోసం, ఎస్.టి.ల కోసం సబ్ ప్లాన్ వచ్చింది కానీ, పూర్తి స్థాయిలో సిమెంట్ రోడ్లు కోసం నిధులు ఇవ్వటం లేదు, డ్రెయిన్ల కోసం నిధులు ఇవ్వటం లేదు, రక్షిత త్రాగునీటి పథకం కోసం నిధులు ఇవ్వటం లేదు, ఇవన్నీ పూర్తి స్థాయిలో ఇచ్చేలా ప్రయత్నం చేయాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను. బి.సి.లు అయితే నోరు లేని జీవులు. అటూ ఇటూ కాకుండా పోయారు, ఇవాళ అన్ని ఫెడరేషన్స్ వేశారు. గొర్రెల కాపరుల ఫెడరేషను, గీత కార్మికుల ఫెడరేషను, మత్స్యకారుల ఫెడరేషను, వడ్డెర ఫెడరేషను, ఇట్లా చెప్పుకుంటూ పోతే 10, 15 ఫెడరేషన్లు వేశారు. ఒకనాడు గ్రామంలో కుల వృత్తులతోటి ఒకరికొకరు పెనవేసుకుని గొప్పగా బతికే సాంప్రదాయముండేది. కుమ్మరి, కమ్మరి కులాల వృత్తులు దెబ్బతిన్నాయి. ఇవాళ ఒక్క మాటలో చెప్పాలంటే గ్రామీణ ప్రాంతాలలో బంగారం చేసుకొనేటి వంటి కంసాలీలు బంగారాన్ని 'తేజాబ్' పట్టడానికి ఏదైతో వాడతారో దాన్ని మింగి చచ్చిపోయినటువంటి దౌర్భాగ్యానికి కారణం మీ ప్రభుత్వాలు మాత్రమే. ఇవాళ మీ విధానాల వల్ల కుల వృత్తులు అన్నీ కుంటుపడిపోయి, సర్వ నాశనమైపోయాయి. ఆ వర్గాల కోసం ఇచ్చిన ఫెడరేషన్‌ల చైర్మన్‌లకు ఒక బుగ్గ కారు, ఒక టేబుల్ కుర్చీ తప్ప ఆ వర్గాల అభ్యున్నతికి నిధులు కేటాయించలేదు. నేను ఆరోజు కూడా అడిగాను, మళ్లీ ఈ రోజూ కూడా అడుగుతున్నాను. ఈ హైదారాబాదు నగరంలో పెద్ద పెద్ద వ్యాపార సంస్థలకు, ఐ.టి. కంపెనీలకు వందల కోట్ల రూపాయల విలువైన భూములు ఇచ్చారు. ఆయా సంస్థలకు రోడ్లు వేశారు, నీటి సౌకర్యం కల్పించారు. ట్యాక్స్ మినహాయింపు ఇచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఒక్కొక్క కంపెనీ ఒక ఉద్యోగం ఇస్తే రూ.20,000 లు ప్రభుత్వం ఇస్తామంది.

మ.1.50

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, ఎన్ని లక్షల మంది గొర్రెల కాపరులు వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు బ్రతుకుతున్నారు? ఎన్ని లక్షల మంది చేపలు పట్టే వాళ్ళు బ్రతుకుతున్నారు? ఎన్ని లక్షల మంది కౌలుకి బ్రతుకుతున్నారు? ఎన్ని లక్షల మంది క్షవరాలు చేసి బ్రతుకుతున్నారు? ఎన్ని లక్షల మంది కుమ్మరి వృత్తి చేసి బ్రతుకుతున్నారు?

వారి కోసం మీరైమైనా చేశారా? ఉన్నత వర్గాల కోసం రూ.20,000 ల చొప్పున ఇచ్చారు కదా? మేము కూడా మనుషులమే, మేము కూడా మా వృత్తులు చేసుకుంటూ మా కాళ్ళ మీద మేము నిలబడుతాం, మేము కూడా ఈ రాష్ట్ర పౌరులమే, మా వృత్తికి చేయూతగా తలసరి రూ.25,000 లు గానీ, రూ.50,000 లు గానీ ఇస్తే మేము కూడా బాగు పడతామని వారు డిమాండ్ చేసిన మాట వాస్తవం కాదా? అందుకే, కార్పొరేషన్‌లు, ఫెడరేషన్‌లను జనాభా ప్రాతిపదికపైన ఏర్పరచి ఆ వృత్తులు పరిపుష్టి కావడానికి, ఆయా వృత్తులు చేసుకునే వారు బ్రతకడానికి, ముందుకు పోవడానికి వారికి డబ్బులు కేటాయించాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రెండవ విషయం, ఇప్పటికే చాలా సార్లు చెప్పాం. తెలంగాణా రాష్ట్ర సమితి పక్షాన మరలా గుర్తు చేస్తున్నాం. గ్లోబలైజేషన్‌లో, లిబరలైజేషన్‌లో, ప్రైవేటైజేషన్‌లో మన వృత్తులన్నీ కూడా నాశనమైపోతున్నాయి. కాని, చైనా వంటి దేశాలు ప్రాచీన వృత్తులను మోడ్రనైజేషన్ టెక్నాలజీతో అనుసంధానం చేస్తూ ఉన్నాయి. ఇక్కడ కూడా ఆ వృత్తులను మోడ్రన్ టెక్నాలజీతో అనుసంధానం చేసి ఆయా వృత్తులలో వాళ్ళు బ్రతికేటట్టుగా, ఆ గౌరవం వాళ్ళు పొందేట్టుగా ఆ దిశగా పథకాలు రచించాలని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఎస్‌టి లకు సంబంధించిన విషయంలో 1/70 యాక్ట్ పూర్తి స్థాయిలో అమలు కాకుండా, లక్షల ఎకరాలు స్థానికేతరులు ఆక్రమించుకున్న భూమిని ప్రభుత్వం తిరిగి తీసుకొని, గిరిజనులకు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేస్తోంది. ప్రైవేట్ ఉద్యోగాల్లో రిజర్వేషన్స్ కల్పించే విధంగా నిర్ణయాన్ని తీసుకోవాలని తమరి ద్వారా మరొక్కసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్రజల కోసమో, అంగన్ వాడి టీచర్ల కోసమో, వికలాంగుల పింఛన్లు పెంచాలనో, డిఎస్‌సి-2012 వారి సమస్యలను పరిష్కరిస్తారనో, పొట్ట చేతబట్టుకొని కన్న బిడ్డల్ని, కళ్ళముందున్న తల్లిదండ్రులను వదిలి పెట్టి గల్ఫ్ దేశాలకు వెళ్ళి అన్నమో రామచంద్రా అని అల్లాడే ప్రజల సమస్యలు పరిష్కరిస్తారనో ఆశించి తెలంగాణ రాష్ట్ర సమితి గొప్పగా ఉద్యమాలు చేస్తోంది. ఈ సమస్యలు సభలో చర్చకు వస్తాయని మా ఆశ. కానీ, గత రెండు నెలలుగా చూశాము. వక్తిగతమైన దూషణలు తప్ప, ఒకరి మీద ఒకరు ఆరోపణలు తప్ప ప్రజా క్షేమం కోసం గాని, ప్రజా శ్రేయస్సు కోసం గాని సభలో చర్చ జరుగుతుందనే ఆశ భంగమైపోయింది. సమస్యల పరిష్కార వేదికగా ఈ సభ మారాలి. అణగారిన వర్గాల కోసం, వారికి న్యాయం జరిగే దిశగా ఈ సభ మారాలి. అంత అర్థవంతమైన, ఫలవంతమైన చర్చలకు వేదికగా మారాలి తప్ప, వ్యక్తిగతమైన దూషణలతో, వ్యక్తిగతమైన ఆరోపణలతో, కేవలం రాజకీయాలే అజెండాగా, సీట్లే అజెండాగా ఉన్నటువంటి పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర సమితి పూర్తిగా ఖండిస్తోంది. తప్పకుండా ఆ దిశగా ఆలోచన చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

(ఆ సమయంలో టిఆర్ఎస్ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ జి. మల్లేష్‌: అధ్యక్షా, మన రాష్ట్రంలో సంక్షేమం సంక్షోభంలో పడుతున్నటువంటి నేపథ్యంలో, ఈ అసెంబ్లీ సమావేశంలోనైనా సంక్షేమ పద్దులపైన మాట్లాడే అవకాశం వచ్చినందున మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. కానీ ఇవాళ మన పరిస్థితి చూస్తే, చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలను వక్రమార్గం పట్టించి ఓట్ల రాజకీయం చేసేటువంటి విధంగా పథకాలు రకరకాల పేర్లతో వస్తున్నాయి. అధ్యక్షా, తమరికి తెలుసు. 1980 వ సంవత్సరంలో నాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారు ఒక రాజకీయ నేపథ్యంలో దేశమంతటా ఎమర్జెన్సీ విధించి, కాంగ్రెస్ పార్టీ అప్రతిష్టపాలైపోయి, కోలుకోలేని దెబ్బతగిలి, తిరిగి ఆ గాయాన్ని మాన్పుకోవడానికి 1980లో.......

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మీరు వంత పాడుతున్నారు. సంతోషం. 1980లో ఆ గాయాన్ని మాన్పుకోవడానికి ఎస్‌సి ఎస్‌టిల కోసం, ఎస్‌సి సబ్ ప్లాన్‌ను అమలు జరపాలని, జనాభా ప్రాతిపదికపైన దేశమంతటా దీనిని అమలు జరపాలని ప్రధానమంత్రి హోదాలో శ్రీమతి ఇందిరా గాంధీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి ఈ నిర్ణయాన్ని సరియైనటువంటి పద్ధతిలో ఎక్కడా అమలు జరుపలేదు. మహారాష్ట్ర, కేరళ, చెన్నై, బెంగాల్‌లలో ఎస్‌సి సబ్ ప్లాన్‌ను వేరే పేర్లతో కొంతమేరకు అమలు జరిపే ప్రక్రియను అక్కడి ప్రభుత్వాలు చేపట్టాయి. ఎస్‌సి కాంపొనెంట్‌కు సంబంధించిన విషయంలో సమర్థులైనటువంటి ఐఏఎస్ ఆఫీసర్లు ఉన్న దగ్గర, ఈ కాంపొనెంట్ అమలు జరుగుతుందా, లేదా అని అప్పుడప్పుడు అడిగే వారు తప్ప, మన రాష్ట్రంలో ఈ కాన్సెప్టే లేనటువంటి పరిస్థితి ఉన్నది.

అధ్యక్షా, ఈ నేపథ్యంలో మన రాష్ట్రంలో బలోపేతమైనటువంటి ఎస్‌సి ఎస్‌టి సబ్‌ప్లాన్ అమలు జరపాలని, దళిత సంఘాలు, గిరిజన సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, వామపక్ష రాజకీయ పార్టీలు, అదే విధంగా ఇతర అభ్యుదయ పార్టీలు, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్లు ఈ ప్రభుత్వ విధానంలో మార్పు రావాలి, ఎస్‌సి ఎస్‌టి సబ్‌ప్లాన్ రావాలి అని పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరిగింది. ఈ పోరాట ఫలితంగా, తెలంగాణ ఉద్యమాల వల్ల ఎలాగూ ప్రతిష్ట కోల్పోయాం గనుక, దళితుల వద్దకు వెళితేనైనా నాలుగు ఓట్లు రాలే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ఒక మంచి పథకాన్ని తీసుకురావాలని ప్రజల ఒత్తిడికి తలవొగ్గి మంచి చట్టాన్ని చేసింది. చట్టాన్ని చేసి, ప్రక్రియను ప్రారంభించినందుకు నేను ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ చట్టంలో చిన్న చిన్న లోపాలు కూడా ఉన్నాయి. ఆ లోపాలను సరిచేసుకోవాలని తమ ద్వారా డిమాండ్ చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, ప్రధానంగా 40 శాతం జనాభా ఉండే ప్రాంతాలను మాత్రమే ఈ చట్టం అమలు జరిపే ప్రక్రియలోనికి తీసుకోవాలని చట్టంలో ఉంది. '40 శాతం జనాభా ఉండే ప్రాంతాలు' అనే మాట ఈ చట్టంలో

ఉండడం వల్ల, గిరిజనులు, దళితులు 40 శాతం కన్నా తక్కువ ఉన్న తండాలలో, గూడెంలలో, దళిత వాడలలో ఇవాళ వాళ్ళకు న్యాయం జరిగే అవకాశం లేదు. 40 శాతం జనాభా ఉండే ప్రాంతాలను మాత్రమే కాకుండా, ఇతర దళితులకు, ఇతర గిరిజనులకు ఈ చట్టం ద్వారా సరియైన న్యాయం జరిగే విధంగా చూడాల్సిన అవసరం ఉందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మల్లేష్ గారు, కంక్లూడ్ చేయండి.

శ్రీ జి. మల్లేష్ః దళిత, గిరిజన, బలహీన వర్గాలు, మైనార్టీలు, వికలాంగులు, మహిళల సంక్షేమం అనేటువంటి మాటల గారడితో ఈ ప్రభుత్వం కాలక్షేపం చేస్తూ ఉన్నది తప్ప ఎస్‌సి ఎస్‌టి సబ్ ప్లాన్ ఆమోదించిన తర్వాత, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసి, ఆ జిల్లాల్లో యాక్షన్ ప్లాన్‌లు తయారు చేసి నిర్దుష్టంగా, ప్రణాళికా బద్ధంగా చట్టం అమలయ్యే విధంగా చేసేందుకు ఈ ప్రభుత్వం ఇప్పటివరకు శ్రీకారం చుట్టలేదని అంటే, ఈ ప్రభుత్వం ప్రచారానికి పెద్దపీట వేస్తోంది తప్ప, ఆచరణకు మాత్రం నోచుకోవట్లేదని అర్థమవుతోంది.

అధ్యక్షా, తమకి తెలుసు. ఇవాళ రచ్చబండ కార్యక్రమం పెట్టారు. ప్రజల సంక్షేమం కోసం అన్నారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో ఎందరో పేదలు, బలహీన వర్గాలు, ఎస్‌సిలు, బిసిలు, గిరిజనులు, ఈ సామాజిక వర్గాలు తమకు సంబంధించినటువంటి సమస్యలపైన, రేషన్ కార్డులపైన, ఆధార్ కార్డ్‌లపైన, పెన్షన్‌లపైన, ఇళ్ళ స్థలాలపైన, ఇళ్ళకు సంబంధించిన సమస్యలపైన దరఖాస్తులు ఇచ్చుకుంటే, ఇప్పటికీ అనేక మందికి దిక్కూ-మొక్కూ లేకుండా పోయింది. సమస్యలు పరిష్కరించిన పాపాన పోలేదు. మరలా రచ్చబండ అంటున్నారు. రచ్చబండలో ప్రజలు, గతంలో మేము ఇచ్చిన దరఖాస్తులు ఏమైనాయని నిలదీసే అవకాశం ఉంది. 'రచ్చబండ' అంతా 'రొచ్చుబండగా' మారే పరిస్థితి ఉన్నది అధ్యక్షా. ప్రజలు ఇచ్చిన ఆ పాత దరఖాస్తులకు సంబంధించి పరిష్కారాలు అమలు జరిపిన తరువాతనే మీరు రచ్చబండకు వెళితే బాగుంటుంది. లేకుంటే అది రొచ్చుబండగా మారే అవకాశం ఉంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః మల్లేష్ గారూ, ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ జి. మల్లేష్ః అధ్యక్షా, ఐదు నిముషాల్లో పూర్తి చేస్తాను. ఇది ఎవరో బిచ్చమేస్తే వచ్చిన చట్టం కాదు. పార్లమెంట్‌లో, పార్లమెంట్ వెలుపల ప్రజల ఆందోళన, పోరాటాల వల్ల కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని చేసింది.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః ఒక్క నిముషం మల్లేష్ గారూ. ఒక్క నిముషం ఆగండి. సునీతా లక్ష్మారెడ్డిగారు మాట్లాడుతారు.

మ.2.00

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి (మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి)ః అధ్యక్షా, సభ్యులు రచ్చబండకు దిక్కులేదంటున్నారు. మొదట రచ్చబండ కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను రెండవ రచ్చబండ కార్యక్రమంలో క్లియర్ చేయడం జరిగింది. రెండవ రచ్చబండ కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను జులై నెలలో జరగబోయే మూడవ రచ్చబండ కార్యక్రమంలో క్లియర్ చేయడం జరుగుతుంది. 6,50,000 పెన్షన్ దరఖాస్తులు, 22,00,000 రేషన్ కార్డు దరఖాస్తులను క్రోడీకరించి మూడవ రచ్చబండ కార్యక్రమంలో పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. మల్లేశ్ః అధ్యక్షా, రచ్చబండ కార్యక్రమంలో అన్ని దరఖాస్తులు పరిష్కారమయ్యాయని గౌరవ మంత్రి గారు చెబుతున్నారు. అది సత్యదూరమైన మాట. పాత వాటిని పరిష్కారం చేసి కొత్త రచ్చబండ కార్యక్రమం ప్రారంభించాలని కోరుతున్నాను. లేకపోతే రచ్చబండ కార్యక్రమానికి పోతే మీరంతా రొచ్చురొచ్చై బయటికి వస్తారు.

అమ్మ హస్తం అనే పథకం పెట్టారు, పాపం అమ్మ చనిపోయి చాలా రోజులైంది. ఈ పథకానికి ఇందిరమ్మ బొమ్మ కూడా వేసుకున్నారు. ఈ పథకం అమలు జరిగే తీరు ఏ మాత్రం బాగాలేదు. తొమ్మిది వస్తువులను ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చౌకధరల దుకాణాల డీలర్ల ద్వారా 4 వస్తువులిస్తున్నారు. ఆ నాలుగు వస్తువులు సరిగా ఇచ్చే పరిస్థితి కూడా లేదు. ఇలాంటి పథకాలు సరిగా అమలు జరగడం లేదు.

ఆరోగ్యశ్రీ నుంచి 130 వ్యాధులను తొలగించారు. వీటిని తొలగించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటిని తిరిగి ప్రవేశపెట్టాలని మనవి చేస్తున్నాను. అభయ హస్తం పథకం క్రింద 60 సంవత్సరాలు దాటిన మహిళలకు పెన్షన్ ఇచ్చేది మహిళలు కట్టిన డబ్బుపై వచ్చిన వడ్డీ పెన్షన్ క్రింద ఇవ్వడం జరుగుతున్నది. దీన్ని 58 సంవత్సరాలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి కోరుతున్నాను.

కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను భూస్థాపితం చేశారు, అడ్రసు లేకుండా చేశారు. భూ సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం ఏ సమస్యను పరిష్కరించగలుగుతుంది. దళితులకు, గిరిజనులకు, బలహీన వర్గాలకు భూమి చాలా ముఖ్యమైంది. వీరు దీని మీద ఆధారపడి జీవిస్తున్నారు. భూమి కోసం చరిత్రలో అనేక పోరాటాలు జరిగాయి. దున్నేవాడిదే భూమి అని భారతదేశంలో ఈ

నినాదాన్నందించింది భారత కమ్యూనిస్టు పార్టీనని చెపుతున్నాను. ఆనాడు భూ పంపిణీ చేయాలంటే భూమి ఏమ్మైనా రబ్బరా, ఇదేమ్మైనా సాగుతుందా అని భూస్వాముల పక్షం వహించి, భూమి ఇస్తామని వాగ్దానం చేసారు. ఈవాళ 6 విడతల భూ పంపిణీ జరిగినా వీరి ద్వారా జరిగే పనులు మీ ద్వారా ప్రభుత్వానికి చెపుతున్నాను.

ప్రధానమంత్రి ఇచ్చిన పట్టా భూముల కాగితాలు మాత్రమే ప్రజల దగ్గర ఉన్నాయి. భూమి ప్రజలకు చెందలేదు. ఇంతకంటే సిగ్గుచేటు ఏముంటుందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం అమలు చేయని పథకాల కోసం ఆర్భాటం 'చిత్తం శివుని మీద భక్తి చెప్పుల మీద' అనే సామెత ఉంది. ప్రభుత్వం చిత్తమంతా ఓట్ల మీద ఉన్నది, భక్తి పథకాల మీద అని నటిస్తున్నారు.

ఈ రోజులల్లో దళితుల మీద చాలా దౌర్జన్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో లక్ష్మీపేట గ్రామంలో నరమేధం జరిగింది. దానికి బాధ్యులు ఎవరు? అధికారపక్షానికి సంబంధం లేదా? ఈ గ్రామ ప్రజలు భూమి సమస్య పరిష్కారం కావాలని అడుగుతున్నారు కాని ఇప్పటికీ దక్కలేదు. ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి, నిజాయితీ లేదు. లక్ష్మీపేట గ్రామ ప్రజలకు ఆ భూమి పంపిణీ చేయవలసిందిగా కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు సంబంధించిన వారిని ఓట్ల కోసం వాడుకుంటున్నారు తప్ప వారి హక్కులను కాపాడడం లేదు. అలాగే మురికివాడల అభివృద్ధిపై శ్రద్ధ లేదు. బీసీలకు సంబంధించిన విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మోసపూరితమ్మైనటువంటిది. బీసీ హాస్టళ్ళల్లో కనీస మౌలిక సదుపాయాలు, టాయిలెట్స్ లేవు, పరికి అడ్డం పెట్టుకొని స్నానం చేసే పరిస్థితులలో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర హాస్టళ్ళల్లో మెరుగైన కనీస మౌలిక సదుపాయాలు కలిగించాల్సినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (రెవిన్యూ శాఖా మంత్రి)ః అధ్యక్షా, కామ్రేడ్ చివరగా భూముల గురించి మాట్లాడారు. కాంగ్రెసు పార్టీ ముందు నుంచి పేదలకు భూములు పంచాలని రాష్ట్రంలో శ్రీ పీవీ నరసింహా రావు, కేంద్రంలో శ్రీమతి ఇందిరా గాంధీ గారు భూసంస్కరణలు తీసుకొచ్చారు, ఇది కాదనలేని సత్యం. ఇంత వరకు 75,00,000 ఎకరాల భూమిని పేదలకు పంచాం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత బాగా భూ పంపిణీ చేసిన రాష్ట్రం లేదు. ప్రభుత్వం, ఈనాం, మిగులు, అటవీ భూములు పేదలకు పంచింది. తొమ్మిది సంవత్సరాలుగా ఆరు విడతలుగా భూములను పంపిణీ చేశాం. ఏడవ విడత, ఇది చివరిది, we want to make it as a final. దానికి జవాబుదారీతనం కూడా ఫిక్స్ చేశాం. 28,150 రెవెన్యూ గ్రామాలలో వీఆర్వో, సంబంధిత సర్వేయరు, ఆర్డీఓ, తాహశీల్దారు ధృవపరచాలి. ప్రభుత్వ భూములు, వ్యవసాయోగ్యమ్మైన, పంచడానికి ఆస్కారం ఉన్న భూములు, అస్సైన్డ్ భూములు చేయమని చెప్పాము. ఇప్పటికే దాదాపు 1,23,000 ఎకరాలు ఉందని తేలింది. ప్రభుత్వ భూమి అస్సైన్ చేయడానికి

ఆస్కారమున్న చివరి అంగుళము వరకు కూడా వచ్చే ఒకటి, రెండు మాసాలలో వంద శాతం కాంగ్రెసు పార్టీ తరపున పంపిణీ చేయబోతున్నామని హామీ ఇస్తున్నాను.

మ.2.10

ఇక నుండి పేద వారికి ఏదైనా భూమి ఇవ్వాలంటే కొని ఇవ్వాల్సి ఉంటుంది. ప్రభుత్వ భూములకు సంబంధించి అవసరాలకుపోను, నిషిద్ధమైనదిపోను మిగిలిన దానిని పేద వారందరికి ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు ఒకటి చెప్పారు. పట్టాలు ఇవ్వలేదని అన్నారు. ఈ రోజు వరకూ 8 లక్షల ఎకరాల భూమి 9 సంవత్సరాల్లో పంపిణీ చేశాము. మరొక 34,000 ఎకరాలు ఇవ్వవలసి ఉందని సభ్యులు చెప్పింది వాస్తవం. అది ఇవ్వలేదు. ఆ భూములకు సంబంధించి కోర్ట్‌లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. కమ్యూనిస్టులు భూమి పంచాలని పోరాటాలు చేశారు. వారిని ఎప్పుడూ మేము తక్కువగా చేసి మాట్లాడింది లేదు. దాని గురించి డిమాండ్ చేయాలి తప్ప మమ్ములను విమర్శించడం సరి కాదు. ఇతర పార్టీలు ఏమి చేసినా, ఊరికే మాట్లాడినా వచ్చేది లేదు, చచ్చేది లేదు. ఊరికే మమ్ములను అంటే పాపం వస్తుంది. కామ్రేడ్స్ అలా మాట్లాడవద్దు. ఈ భూములకు సంబంధించి గౌరవ సభ్యులందరికి తెలియచేసేదేమంటే, మొన్ననే అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. పారదర్శకంగా జరుగుతోంది. గతంలో మాదిరిగా కార్యాలయాల చుట్టూ తిరగకుండానే, అన్నీ చక్కగా లభిస్తున్నాయి. ఈ రోజు ఉదయం లెక్క ప్రకారంగా, 1,90,00,000 సర్టిఫికెట్లు రైతాంగానికి కావలసినవి మీ-సేవ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఇంకా ఎక్కడయినా పట్టాలు ఇచ్చి పొసెషన్ ఇవ్వకపోతే మా దృష్టికి తీసుకురండి, తప్పకుండా వాటిని పరిష్కరిస్తాము. భూములు ఏమైనా ఉంటే, అవి పేద వారికి ఇవ్వాలనీ, లేనట్లయితే ప్రభుత్వం దగ్గర ఆ భూములు ఉండాలనేదే కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్. దయచేసి మరొకసారి ఇటువంటి స్వీపింగ్ రిమార్క్స్ కాంగ్రెస్ పార్టీ మీద చేయరాదని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER. In accordance with the sub-rule 3 of Rule 154 of the Rules of Procedure, at the expiry of the time allotted for the discussion of Demands for Grants, I shall now put all the Cut Motions and the Demands for Grants to Vote:

The question is:

"That the Cut Motions from 1 to 19 are before the House"

(Pause)

Motion was negatived and the Cut Motions from 1 to 19 are lost.

The question is:

"That the Government be granted a total sum of not exceeding Rs. 138702,45,71,000 under Demands Nos. 1 to 40 moved on 26th March, 2013"

(Pause)

Motion was adopted and the Demands are granted.

Now the House is adjourned to meet again at 9.00 a.m. on Friday, the 21st June, 2013.

(The House then adjourned at 2.14 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 21st June, 2013.)